

VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

702667

సంపుటి 17, సంచిక 197] విజయవాడ 28—10—1967 శనివారం [6 పేజీలు 12 పై.

కండ్లకు రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింపచేయును

దర్బార్ కాటుక

(రిజిస్టర్డ్)

తయారీదారులు. రాంబీర్ & కో., బొంబాయి - 4.

దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు

బ్యాంకుల పైసామాజిక అజమాయిషీ కేవలం రాజకీయ బూటకం

జాతీయకరణ ఒక్కటే తరుణోపాయమని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా ఉద్ఘాటన

ఈ విషయంలో కేంద్ర మంత్రివర్గం, కాంగ్రెస్ కార్యవర్గం తమ దశసూత్ర పథకానికి తిలోదకాలిస్తున్నవని విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 26

బ్యాంకులపై గుత్త పెట్టుబడిదారుల ప్రాబల్యం పెరిగిపోయిన దృష్ట్యా నేడు వాటిని జాతీయంచేయడం ఒక్కటే దేశానికి తరుణోపాయమని, బ్యాంకులపై సామాజిక అజమాయిషీ నెలకొల్పుతామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాట కేవలం రాజకీయ బూటకమని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త నేడు నిశితంగా విమర్శించారు.

బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు గురించి, కేంద్ర మంత్రివర్గం, కాంగ్రెస్ కార్యవర్గం, ఒక్క ముక్కయినా చెప్పలేకపోయాయనీ తమ దశసూత్ర పథకానికి తామే ద్రోహం చేయడానికి సిద్ధపడ్డాయనీ శ్రీ భూపేష్‌గుప్త అన్నారు.

భారతదేశంలోని బ్యాంకు పరిశ్రమపై ఇటీవల నలుగురు ఆర్థిక ప్రముఖులు చేసిన అధ్యయనం, ప్రయివేటు బ్యాంకింగ్ పద్ధతిలో గుత్తపెట్టుబడిదారుల ప్రాబల్యం అధికంగా వున్నదని చెప్పి "గట్టి తీర్పు" అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా వేడిక్కడన్నారు.

శ్రీ భూపేష్‌గుప్తా వేడిక్కడానికి ప్రకటనయినా యింకా యిలా అన్నారు:

అభ్యుదయ భావాలుగల వారెవరైనా ఆధ్యయన బృందపరిశీలన మీద బ్యాంకులను జాతీయకరణను ఆమోదిలవాల్సి వుంటుంది. అయితే దమ్ము రింది: బడా పెట్టుబడిదారుల ప్రయోజనం రక్షించాలనే ఆతురతతప్ప, మరో యావ లేని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం యిందుకు ప్రయత్నించుతుందని భావించలేము. ఇక ఎ.ఐ.సి.సి యేమి చేస్తుందో చూడాలి. కేంద్ర మంత్రివర్గం కాంగ్రెస్ కార్యవర్గమూ, రెండూ తమ స్వంతమైన దశసూత్ర పథకానికి ద్రోహం చేయడానికి నిశ్చయించాయి బ్యాంకులు జాతీయ చేయాలన్న, రాజభరణాల రద్దు చేయాలన్నం జాతీయ డిమాండ్‌లను గురించి ఒక్కముక్క చెప్పలేకపోయాయి. బ్యాంకులపై సామాజిక అజమాయిషీ రాజకీయ బూటకంతప్ప వేరేమీకాదు."

భారత కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ

పాట్నాలో డిసెంబరు 7 నుండి 15 వరకు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

భారత కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ 1968 ఫిబ్రవరి మాసంలో 7 నుండి 15 వ తేదీ వరకు బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జరుగుతుంది.

పై విషయం ఆదివారం న్యూఢిల్లీలో సమావేశమైన భారతకమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం యీ తేదీలను నిర్ణయించింది

నవంబర్ 27 నుండి డిసెంబరు 4 వరకు జరిగే జాతీయ సమితి సమావేశంలో పార్టీ మహాసభకు సంబంధించిన పత్రాలకు తుది రూపం యిస్తారు. ఈ పత్రాలను తయారు చేయటానికి జాతీయ సమితి నియమించిన ఉపసంఘాలు అప్పుడే పని ప్రారంభించాయి. న్యూఢిల్లీలో ఈ ఉపసంఘాలు అక్టోబరు 19 నుండి సమావేశాలు జరుపుతున్నాయి.

అక్టోబర్ 26 నుండి 30 వరకు న్యూఢిల్లీలో కేంద్ర కార్యవర్గం సమావేశం జరుగుతుంది.

సింగరేణి సమ్మె 8 వ రోజు కొనసాగింపు

దీర్ఘకాలిక సమ్మెకు సన్నద్ధం కమ్మని కార్యాచరణ సమితి పిలుపు

హైదరాబాద్, అక్టోబరు 27

వేతన కమిషన్ సిఫారసులకు అనుగుణంగా జరపాలని ప్రారంభించిన సింగరేణి గని కార్మికుల సమ్మె 8 వ రోజు. నేడు కూడా జయప్రదంగా సాగింది.

ఒక్కరుకూడా పనులలోకి వెళ్ళలేదని యిక్కడి కంపెనీ వార్తలద్వారా తెలుస్తోంది.

విన్న డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ అధ్యక్షతన కొత్తగూడెంలో జరిగిన 14 వేల మంది కార్మికులవర సమ్మెను కొనసాగించాలని నిర్ణయించింది.

సమిష్టి కార్యాచరణ కమిటీ నాయకులు యుతులు కొత్తపల్లి శ్రీనివాసన్, రామిరెడ్డి రాజేశ్వరరావు, పరిమ్. నారాయణ రెడ్డి ప్రభృతులు హైదరాబాద్‌లో జరిగిన సంయు

(మిగతా 2వ పేజీలో)

3 నెలలుగా జీతాలు లేని కృష్ణాజిల్లా టీచర్లు

బందరు, అక్టోబరు 27

కృష్ణాజిల్లాలోని ఎయిడెడ్ స్కూల్ టీచర్లకు గత మూడు నెలలుగా జీతాలు యివ్వలేదు.

రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇందుకు ధనం సంబంధిత కాలేజీల విద్యాశాఖ అధికారులు అంటున్నారు. వెంటనే తమ దయనీయ స్థితిని గమనించి జీతాలు యివ్వాలని టీచర్లు కోరుతున్నారు.

నిర్మాణ సమస్యలపై మార్క్సిస్టులచర్చలు

కాలికట్‌లో ప్రధాన పాత్రవహించే సూచన

కాలికట్, అక్టోబరు 27

పార్టీ నిర్మాణ సమస్యలపై రేపటి నుండి యిక్కడ జరిగే మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ చర్చించుతుంది.

కేరళ, బెంగాల్ రాష్ట్రాల్లో పార్టీలో చురుగ్గా వుంటున్న "ఉగ్రవాద" శక్తుల గురించి ప్రధానంగా చర్చ జరుగుతుంది.

పొలిట్‌బ్యూరో ఈ విషయమై ఒక నుదీర్ఘ నివేదిక రూపొందించి కేంద్రకమిటీ సభ్యులకు అందజేసింది. ఆ పత్రం ఆధారంగా కేంద్రకమిటీలో చర్చలు జరుగుతాయని శ్రీ రణదివే చెప్పారు.

నిర్మాణ విషయంలో పాటించవలసిన కొన్ని సూత్రాలను కేంద్ర కమిటీ రూపొందించుతుందని ఆయన అన్నారు. కలకత్తా సమావేశం అనంతరం నిర్మాణ సమస్యలగురించి పార్టీలో చర్చించటం ఇదే మొదటి దఫా అని అన్నారు.

ఉగ్రవాదులను బెంగాల్ పార్టీలో మెజారిటీ వుంటే బయటికి పోనవసరం లేదని అన్నారు.

ఉత్తర ప్రదేశ్ సాధ్య కార్యక్రమాన్ని పార్టీకి రాజీనామా యివ్వలేదని చెప్పారు.

కూలిదండుకు విశ్వవిద్యాలయ క్షేత్ర కార్మికులు

హైదరాబాద్, అక్టోబరు 27

దీపావళి మాసంలో, రాష్ట్రీయ కిసాన సభకు రాష్ట్రీయ వ్యవసాయ కార్మిక సంఘం తలపెట్టిన కూలిదండులో వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీలోని వ్యవసాయ క్షేత్ర కార్మికులు 2 వేలమంది పాల్గొనారని. నేడు జరిగిన సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

వ్యవసాయ క్షేత్ర కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాలిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కిసానసంఘాల నాయకులు శ్రీ ముత్తుముహమ్మదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోటల కార్మికసంఘ కార్యదర్శి శ్రీ జి సింహారెడ్డి ప్రసంగించారు.

ఖమ్మం జిల్లాలో హైస్కూల్ విద్యార్థుల సమ్మె

ఫీజుల హెచ్చింపుకు నిరసనగా

కొత్తగూడెం, అక్టోబరు 27

ట్యూషన్ ఫీజుల హెచ్చింపుకు నిరసనగా మధిర తాలూకాలో ప్రారంభమైన జిల్లాపరిషత్ హైస్కూళ్ళ విద్యార్థుల సమ్మె ఖమ్మం జిల్లా అంతటికీ వ్యాపించింది. మధిరలో 5 రోజులుగా సమ్మె జరుగుతోంది.

కొత్తగూడెం, హైస్కూళ్ళలో ఈరోజు సమ్మె ప్రారంభం అయ్యింది. జిల్లాలోని ముఖ్య కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలను మూయించటానికి కుయత్నం

రాష్ట్ర సహకార చక్కెర మిల్లుల సంఘం డైరెక్టర్ల సమావేశం కుత్సిత సిఫారసు

హైదరాబాద్, అక్టోబరు 27

1967-68 సీజన్‌లో రాష్ట్రంలోని సహకార పంచదార మిల్లులను మూత బెట్టవలసిందిగా సలహా యివ్వాలని ఆంధ్రప్రదేశ్ సహకార పంచదార ఫ్యాక్టరీల సమాఖ్య డైరెక్టర్లు నిర్ణయించారు

ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, సహకార ఫ్యాక్టరీల జాతీయ సమాఖ్యకు ముందుగా తెలియజేయవలసిందిగా ఫ్యాక్టరీల మేనేజింగ్ డైరెక్టర్లకు సూచించాలని నిశ్చయించారు.

చెరకు కావలసినంత స్థిరంగా దొరకక పోవటం, బెల్లం వండడానికి రైతులు హెచ్చు ధరకు చెరకును అమ్ముకోవటం, ఉత్పత్తియిన పంచదారలో 40 శాతం బహిరంగ మార్కెట్టులో అమ్ముకునే విషయమై అస్థిర పరిస్థితి వుండటం, ఈ సలహాకు కారణంగా పేర్కొన్నారు.

10 పైసల సాంప్ 3 రూపాయలు

భువనేశ్వర్, అక్టోబరు 27

ఇటీవల తుపాన్‌కు గురయిన కటక్‌జిల్లా గ్రామాల్లో 10 పైసల రిపబ్లిక్ సాంప్ రు. 1½ నుండి 3 రూపాయల వరకు అమ్ముతున్నారని పి. యస్. పి. నాయకుడు శ్రీ ఎస్ ద్వివేది వేడిక్క తెలిపారు

కూలిపోయిన ఇండ్ల మరమ్మతులకోసం ప్రభుత్వం ఇచ్చే రు 30 గ్రాంట్లు తీసుకునే వారు 10 పైసల స్టాంప్ అంటించి రశీదు ఇవ్వవలసి రావటంతో గ్రామస్థులు స్టాంపులు తీవ్ర కొరత ఏర్పడింది. ప్రభుత్వ గ్రాంటును పంచే అధికారులే స్టాంప్‌లను యిచ్చేటట్లు చూడాలని శ్రీ ద్వివేది రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.

సోవియట్‌లో విప్లవ దినోత్సవ సన్నాహ సంరంభం

శ్రీ ముసూద్ అలీఖాన్

[విశాలాంధ్ర మాస్కో విలేకరి]

మాస్కో, అక్టోబరు 26

రష్యన్ విప్లవం వజ్రోత్సవాలకు సోవియట్ దేశం నలుమూలలా విపులసన్నాహాలు వారంభమైనవి. ఈ సత్కార్యాలను అపూర్వమైనరీతిలో భారీ ఎత్తున జరిపేందుకు సర్వత్రా ఏర్పాట్లు వేగంగా పూర్తిచేస్తున్నారు. సోవియట్ దేశ ప్రజలు తాము వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని ఈ ఉత్సవాల సందర్భంగా ప్రదర్శిస్తారు.

రాజధాని మాస్కోలోనూ, సుదూర ప్రాంతాల్లోని సోవియట్ పట్టణాల్లో కూడా అప్పుడే ఉత్సవాలంకరణలు ప్రారంభమయ్యాయి సర్వత్రా పండుగ వాతావరణం గోచరిస్తున్నది. విదేశ గృహాలను, వీధులనూ నేత్రపర్యంగా అలంకరిస్తున్నారు. విద్యుద్దీపాలంకరణలనూ, బ్యానాలనూ ప్రదర్శనలూ భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

మాస్కోలోని "పెవెన్సుహెలెన్" అనే ఒక పెద్ద బోజన మందిరం పైన నిర్మించిన, ప్రపంచం అంతటిలోకి ఎత్తైన 537మీటర్లఎత్తుగల టెలివిజన్ టవర్ ఈ ఉత్సవ సంవత్సరం కానుకగా ప్రసారాలు ప్రారంభించింది. ఈ టవర్‌లో భాగంగా నిర్మించబడిన "పరిభ్రమణ అంతస్తు"ను మరి కొద్దిరోజుల్లో ప్రారంభించబోతున్నారు. 70 వేల మిలియన్ల ఎంక్యాన్ ఓట్ల శక్తిగల విద్యుద్యంత్రం సాయంతో ఈ అంతస్తు తిరుగుతూ వుంటుంది.

ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని దేశం అంతటా పట్టణాల్లోనూ, పల్లె ప్రాంతాల్లో గూడా కార్మికులు, రైతులు, యితర వృత్తులవారూ అధికోత్పత్తి నూతన లక్ష్యాలను సాధించడం కోసం ప్రయత్నిస్తున్నారు.

అన్ని తరగతుల ప్రజలూ ఉత్సవ వేడుకలను ప్రయత్నాలు చేస్తున్నారు. తమ కుటుంబ సభ్యులకోసమూ ఐదారు మాసాలు కొనేవారితో నగర వీధులు కిటకిట లాడుతున్నవి.

లెనిన్‌గ్రాడ్‌లో శాంతి ఉత్సవం

అక్టోబరు విప్లవానంతరం సోవియట్ ప్రభుత్వం జారీ చేసిన శాంతి డిక్రీని సంస్మరిస్తూ, లెనిన్‌గ్రాడ్ నగరంలో సోవియట్ శాంతిసంఘం ప్రత్యేక ఉత్సవం ఏర్పాటు చేస్తున్నది. సోవియట్ కార్మిక సంఘాల కేంద్ర సంస్థ కూడా లెనిన్‌గ్రాడ్‌లోనే మరో పెద్ద ఉత్సవం జరుపుతుంది. ఈ ఉత్సవములో భాగంగా జరిగే అంతర్జాతీయ సభకు అనేక దేశాల కార్మిక, శాంతి ఉద్యమాల నాయకులను ఆహ్వానించారు.

దేశదేశాలనుండి వచ్చే యీ అతిథులంతా నవంబర్ 3 వ తేదీన మాస్కోకు చేరుకుంటారు. ఆ రోజు యిక్కడ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సుప్రీం సోవియట్ రష్యన్ ఫెడరేషన్ సంయుక్త సమావేశం వుంటుంది.

ఆరవతేదీన మాస్కోలో గొప్ప పౌరసభ జరుగుతుంది. 7 వ తేదీన ఎర్రచౌక్‌లో భారీ సైనిక విన్యాసం వుంటుంది.

ప్రపంచంలోని అనేక దేశాలనుండి సోవియట్ పార్టీల నాయకులు, ప్రతినిధివర్గాలను, సోవియట్ ప్రభుత్వం యీ ఉత్సవాలకు ఆహ్వానించింది.

ఈ ఉత్సవాల సందర్భంగానే మాస్కోలో కొత్తగా లెనిన్ స్మారక చిహ్నాన్ని గూడా ఆవిష్కరించబోతున్నారు.

పశ్చిమాసియాకు రాష్ట్ర వాణిజ్య ప్రతినిధి వర్గం

హైదరాబాద్, అక్టోబరు 27

పశ్చిమాసియా దేశాలలో భారతదేశ వస్తువుల అమ్మకాన్ని పెంచడానికి ఒక ప్రత్యేక ప్రతినిధివర్గాన్ని పంపాలని రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్యశాఖ తలపెట్టింది.

సిగరెట్లు గాజులు, తివాసీలు వగైరా వస్తువులు అమ్ముకానికి పశ్చిమాసియా మార్కెట్‌లో మంచి అవకాశాలు గలవని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం 50 కోట్ల వరకు విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించుతున్నది. దీనిని రెట్టింపుగా రు. 100 కోట్లకు పెంచ వచ్చునని అన్నారు.

ప్రతినిధివర్గం కేవలం మార్కెట్టు పరిస్థితి గురించి పరిశీలించడంకోసమే. అక్కడి అమ్మకాలకు సౌకర్యం వహించుతుంది.

పాతికేయుల వేజ్ బోర్డు సిఫారసులు

ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

స్వల్ప సవరణతో పాత్రికేయుల వేజ్ బోర్డు సిఫారసులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు నేడొక అధికార ప్రకటన వెలువడింది.

ప్రభుత్వం చేసిన సవరణలవల్ల, కమిటీ సిఫారసులలో గుణాత్మకమయిన మార్పు ఏదీ రాదని కార్మిక శాఖ ప్రకటించింది.

ఒకటి రెండు మూడు తరగతుల పత్రికలు వీరికిస్తున్న వేతనాల ఎక్కువలో బోర్డు సిఫారసులు 1967 జనవరినుంచి, మిగిలిన తరగతి పత్రికలు, సంస్థల విషయంలో జూలైనుండి అమలులోకి వస్తాయి.

అమెరికాలో భారత రాయబారిగా అలియావార్ జంగ్

న్యూఢిల్లీ, అక్టోబరు 27

అమెరికాలో భారత రాయబారిగా అలియావార్ జంగ్‌ను నియమించడానికి ఒక ప్రత్యేక ప్రతినిధివర్గాన్ని పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రకటించింది.

శ్రీ కె. కె. షా నాయకత్వంలో కేంద్రమంత్రులు ఉమిందాసు, ఉపనేత శ్రీ జంగ్ మాతర నాయకత్వాలను స్వీకరిస్తారు.

యు.పి.లో కాంగ్రెస్ విచ్ఛిన్నానికి నాంది

ఆగ్రా కాంగ్రెస్ కార్యదర్శి రాజీనామా: పలువురు కమ్యూనిస్టుపార్టీలో ప్రవేశం

ఆగ్రా, అక్టోబరు 26

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎత్తరం ప్రారంభం అయినట్లు కన్పిస్తోంది

కొలువులోని కీలకం ఆగ్రా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కరణ్‌సింగ్ పార్టీకి రాజీనామా యిచ్చారు ఇప్పటికి 40 మంది ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ లోధన్ నాయకత్వంలో (మాజీ ప్రధాన కార్యదర్శి) కమ్యూనిస్టు పార్టీలో చేరారు.

ఈ నెల 23 వ తేదీన జిల్లాలోని 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రాలో సమావేశం కాబోతున్నారు. జిల్లా మాజీ కాంగ్రెస్ అధ్యక్షులూ, జిల్లా పరిషత్ అధ్యక్షులూ అయిన శ్రీ పుష్పరాజ్ సింగ్ జాదూన్ తర్వాత ఈ సమావేశం జరుగుతున్నది.

పేరుకూ కాంగ్రెసుకు రాజీనామాచేసి కమ్యూనిస్టులలో కలిసి కొత్త పంథాలో పని చేయడానికి నిర్ణయించుకున్నారని తెలుస్తోంది.

ఈ సమావేశానికి ఉత్తర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కామ్రేడ్ అజయ్ ఘోష్, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ పరమానంద రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ వార్షణ్ రాయ్, రాష్ట్ర కిసాన్ సభ కార్యదర్శి శ్రీ ఎస్. పి. తివారీ హాజరవుతున్నారు.

ఈజిప్టు నూనె శుద్ధి కర్మాగారంలో మంటల ఆర్పివేత

కైరో, అక్టోబరు 27

ఇస్కాయిల్ ఫరంగి కాల్పుల మూలంగా సూయెజ్ ఎడ్డంలోని నూనె శుద్ధి కర్మాగారంలో చెలరేగిన మంటలను ఈ రోజు ఈజిప్టు అగ్నిమాపక దళాలు ఆర్పగలిగాయి

ఇస్రాయిల్ దిప్పాయిరీను ముందిన తర్వాత ఈ శుద్ధి కర్మాగారంపై కాల్పులు జరగవచ్చునని సూయెజ్ గవర్నర్ భావించి ఫ్యాక్టరీలోని కార్మికులను త్వరగా తరలించి వలసిందిగా ఉత్తర్వులు యిచ్చారు. ఇస్రాయిల్ కాల్పులు జరిగేలోగా ఆ పని పూర్తి కాలేదు

ఒక నిర్ణయంగా మిగతా అన్ని సంస్థలు మంటలు ఆర్పివేయబడినాయి

అమెరికా సాంస్కృతిక కేంద్రం ముందు విద్యార్థుల ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబరు

అక్టోబరు 28 వ తేదీ సాయంత్రం అమెరికా సాంస్కృతిక కేంద్రం ముందు వియత్నాం సంఘీభావ విద్యార్థి కమిటీ ఆధ్వర్యాన ప్రదర్శన జరుగుతుంది.

ఆదివారం సంచికలో

— భారత కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ సన్నాహాలు
"పార్టీ నియమాలు, నైతిక ప్రమాణాలు" ప్రత్యేక వ్యాసం

— అక్టోబరు విప్లవం - అంతర్జాతీయ ప్రభావం
భగత్ సింగ్ అమరవీరుడు విజయకుమార్ సిన్హా ప్రత్యేక వ్యాసం

— రైలు ఇంజన్ కథ - చిన్నారులకోసం వ్యాసావళి
మనూనా గేయం.....

— సినిమా పుటలో
పాఠకుల ప్రశ్నలకు సంగీత దర్శకుడు శ్రీ సంగ్యాల జవాబులు

— సీరియల్ నవల, గేయాలు, గ్రంథ సమీక్ష వగైరా

బ్యాంకుల జాతీయకరణకు కాంగ్రెస్ కార్యవర్గ విముఖత

సామాజిక అజమాయిషీ చాలునని నిర్ణయం

జలంధర్, అక్టోబరు 27

బ్యాంకులపై సమాజిక అజమాయిషీని నెలకొల్పాలనే కేంద్ర ప్రభుత్వ పథకాన్ని కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గం ఆమోదించిందని ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పత్రికలవారికి చెప్పారు. సమాజిక కంట్రోలు అంటే ప్రస్తుతానికి జాతీయకరణ అని అర్థంకాదని ఆయన వివరించారు.

ప్రధానిఇందిరాగాంధి డిప్యూటీ ప్రధాని మొరార్జీదేశాయి రేపు ఎ. ఐ. సి. సి ముందు దశసూత్ర పథకంపై సాధారణ ప్రకటనలు చేస్తారని, ముఖ్యంగా బ్యాంకులపై సామాజిక అజమాయిషీ, సాధారణ భీమావ్యాపారం జాతీయకరణ గురించి ప్రభుత్వ వైఖరిని వివరిస్తారని అన్నారు

సాధారణ భీమా వ్యాపారాన్ని జాతీయం చేయాలని కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది. అయితే ఈ విధ్యాన్ని సమర్థవంతంగా, ఎక్కువ ప్రయోజనకరంగా ఎలా అమలు జరపాలనే విషయమై పరిశీలించాలి అన్నారు.

మాజీరాజాలిచ్చే రాజభరణాలు, ప్రత్యేక సౌకర్యాల విషయమై వారితో హోంమంత్రి చావన్ చర్చలు జరుపుతారని అన్నారు. వాటిని సమంజసపెట్టి రాజాలను ఒప్పించాలని యత్నిస్తారని అన్నారు.

రుణాలు, పెట్టుబడిదారుల విధానాన్ని నిర్ణయించటానికి, "జాతీయ పెట్టుబడుల సమితిని నెలకొల్పాలని భావిస్తున్నానని ఆర్థికమంత్రి అన్నారు. ఏ రంగానికి ఎంత శాతం పెట్టుబడులు మంజూరు చేయాలో ఈ సమితి నిర్ణయించుతుందని మొరార్జీ అన్నారు.

ఆర్థిక మంత్రి చెబుతున్న తర్కంవల్ల వనగూడే ప్రయోజనం ఎంత వుంటుందని, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ వి. బి. గుప్తా శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రభృతులు ప్రశ్నించారు.

శ్రీ దేశాయి "సమాజిక కంట్రోలు" పథకాన్ని కార్యవర్గం ఆమోదించింది.

బ్యాంకుల్ని జాతీయం చేయాలని, రాజభరణాలను రద్దు చేయాలని శ్రీ కె. డి. మాలవియా గట్టిగా కోరగా, ఎస్. కె పాటిల్ అంతగట్టిగా వ్యతిరేకించారు.

"బ్యాంకుల జాతీయకరణ" ప్రతిపాదన లేవదీస్తారా అని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ "ఆర్థికమంత్రి పథకం వల్ల ప్రయోజనం లేకపోతే జాతీయకరణ తరువు మీగతా చర్యలను తీసుకోవచ్చునని అన్నాను.

రాజభరణాలను, రాయితీలను రద్దు చేయడానికి రాజ్యాంగసవరణ, పద్ధతిలో నిషేధంలేదని హోం మంత్రి కార్యవర్గ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తోంది.

మాజీ రాజులను యిచ్చే రాయితీలరద్దుపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ రాజభరణాలను రద్దుపరచే విషయంలో మాకీరాజుల సంప్రదింపులు జరిపి వారిఅభిప్రాయాలను సేకరించాలని కార్యవర్గం అభిప్రాయపడినట్లు సాదిక్ అలీ కొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

1975 సంవత్సరం నాటికి ప్రజల కనీస అవసరాలను తీర్చడం కష్టమనీ, కాని, ఆ లోపటికి ప్రతిఒక్కరికీ రాట్టాలకి నీళ్ళ నివేశన స్థలాలు సమకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ కార్యవర్గం అభిప్రాయపడినట్లు తెలియజేశారు.

బ్యాంకుల సామాజిక అజమాయిషీ విధానానికి ప్రభుత్వం ఆమోదించిందని ప్రధాని ఇందిరాగాంధీ ఉపప్రధాని మొరార్జీదేశాయి కార్యవర్గ సమావేశంలో తెలియ జేశారు.

సామాజిక అజమాయిషీకి చెందినవారితో ఎ.ఐ.సి.సి సమావేశం విస్తృతంగా జరగాలని చర్చించాలని దాన్ని కాంగ్రెసుపార్టీ ఏ నిర్ణయం చేసినా దానికి కట్టుబడి వుంటామనీ ఇందిరాగాంధీ తెలియజేశారు.

బ్యాంకుల సామాజిక అజమాయిషీకి చెందిన తన స్వంత పథకాన్ని ఆమోదించడానికి పార్టీ అంగీకరించాలని మొరార్జీ కోరారు. బ్యాంకుల డైరెక్టర్లలో ప్రభుత్వంతో సమానంగా చేయడం ఇవన నమ్మకం నియమించాలని, బ్యాంకులు ఎదాలు, పెట్టుబడి విధానాలను ప్రజాస్వామ్యపరచాలని మొరార్జీ దేశాయి తన పథకాన్ని ఎలరిస్తూ చెప్పారు.

బ్యాంకుల జాతీయకరణ

సామాజిక అజమాయిషీ విధానం

బ్యాంకులపై సామాజిక అజమాయిషీని నెలకొల్పడం, జాతీయకరణ ఆమోదించిన ప్రధాని ఇందిరాగాంధీ ఉపప్రధాని మొరార్జీదేశాయి కార్యవర్గ సమావేశంలో తెలియ జేశారు.

సామాజిక అజమాయిషీకి చెందినవారితో విస్తృతమైన సమావేశం ఎ.ఐ.సి.సి సమావేశం విధ్యుక్తంగా జరపాలని నిర్ణయించారు.

బ్యాంకుల్ని జాతీయం చేయాలని, రాజభరణాలను రద్దు చేయాలని శ్రీ కె. డి. మాలవియా గట్టిగా కోరగా, ఎస్. కె పాటిల్ అంతగట్టిగా వ్యతిరేకించారు.

"బ్యాంకుల జాతీయకరణ" ప్రతిపాదన లేవదీస్తారా అని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ "ఆర్థికమంత్రి పథకం వల్ల ప్రయోజనం లేకపోతే జాతీయకరణ తరువు మీగతా చర్యలను తీసుకోవచ్చునని అన్నాను.

రాజభరణాలను, రాయితీలను రద్దు చేయడానికి రాజ్యాంగసవరణ, పద్ధతిలో నిషేధంలేదని హోం మంత్రి కార్యవర్గ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తోంది.

మాజీ రాజులను యిచ్చే రాయితీలరద్దుపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ రాజభరణాలను రద్దుపరచే విషయంలో

తెలంగాణా రక్షిత కౌల్దారీలకు ప్రభుత్వం తలపెట్టిన ద్రోహం

భూస్వాములకు రెట్టింపు చెల్లించుకోవలసి వస్తున్న స్థితి

కమ్యూనిస్టు నాయకులు శ్రీ గిరిప్రసాద్ విమర్శ

హైదరాబాదు, అక్టోబరు 26

ఆంధ్ర ప్రభుత్వం 12 సంవత్సరాల క్రితం ఆమోదించిన హైదరాబాదు కౌల్దారీచట్టం లోని 38-ఇ నిబంధనను ఖమ్మంజిల్లా ములుగుతాలూకా మినహా మిగతా తెలంగాణా ప్రాంతంలో అమలు జరపలేదనీ, ఫలితంగా తెలంగాణా కౌల్దారు ఆక్రమిత భూములనిమిత్తం భూస్వాములకు రెట్టింపుడబ్బు చెల్లించవలసి వస్తోందనీ, భూస్వాముల ప్రయోజనాలను కాపాడ్డానికే ప్రభుత్వం పై నిబంధనను యింతవరకు అమలు జరపలేదనీ తెలియజేశారు

హైదరాబాదు కౌల్దారీ చట్టంలోని 38-(ఇ)సెక్షను యావత్తు తెలంగాణా ప్రాంతంలోను అమలు జరపబడుతుందనీ. అందువల్ల తెలంగాణా కౌల్దారులు భూమి లభ్యమౌతుందనీ రెవెన్యూ మంత్రి అక్టోబరు 24న చేసిన ప్రకటనలోని వాస్తవాలను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వట్టుబత్తిన శ్రీ యస్. గిరిప్రసాద్ యీ ప్రకటనలో జయప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణా రైతులకు 38 (ఇ) సెక్షను అమలు జరపడానికి చేసిన నిర్ణయం ఒక వరం అని పేర్కొంటూ రెవెన్యూమంత్రి వర్ణించారు.

కాని వాస్తవం యింకోవిధంగా వుంది. హైదరాబాదు కౌల్దారీ చట్టం 12 సంవత్సరాల క్రితమే చేయబడినప్పటికీ, ఖమ్మంజిల్లాలోను ములుగు తాలూకాలోను మినహా, యింత కాలంనుండి అవటంలోని 38 (ఇ)సెక్షనును మిగతా తెలంగాణా ప్రాంతంలో ఎందుకు అమలు జరపలేదని ఆయన ప్రశ్నించారు

ఇంతకితడు ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవాలు చాలా గడిచిపోయాయనీ కాని ఆంధ్ర ప్రభుత్వం లోగడ ఏ వార్షికోత్సవ సందర్భంలోనూ తెలంగాణా కౌల్దారులకు యీసామాన్యమైన అతిచిన్నవరాన్ని ఎందుకు ప్రసాదించలేక పోయిందనీ ప్రశ్నించారు. కాని యీ ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి యిచ్చిన సమాధానాలు చాలా హాస్యాస్పదంగా వున్నాయి. యీ వత్తు ఆంధ్ర ప్రదేశ్‌కు ఒకే చట్టం తీసుకు రావాలని ప్రభుత్వం భావించిందనీ, అందుచేత పై సెక్షను అమలు జరపడం సాధ్యం కాలేదని రెవెన్యూమంత్రి సెలవిచ్చారు.

కౌల్దారీ విషయంపై లోగడ కొన్ని సభలలో ప్రభుత్వం ఒకటి రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ఆ బిల్లులలో పొందుపరచిన అన్ని సెక్షన్ల ఫలితంగా హైదరాబాదు కౌల్దారీ చట్టంలోని మంచి సెక్షనుకూడా వమ్మయిపోయిన విషయం సుస్పష్టమవుతుంది. తెలంగాణా రక్షితకౌల్దారు ప్రయోజనాలకు ఆ బిల్లులలోని విబంధనలు వ్యతిరేకమని పత్రికా కమ్యూనిస్టుపార్టీ, యితర ప్రజాసమితులు, అధిక సంఖ్యాక ప్రజలు వాటిని వ్యతిరేకించడం జరిగింది. అనేకమంది సాధారణ కౌల్దారులకు ఎట్టిరక్షణ లేకేలేదు.

తెలంగాణా ప్రాంతీయ కమిటీ కూడా పై బిల్లులను వ్యతిరేకించడంతో. వాటిని వ్యక్తి చెప్పడం జరిగింది. దీనికి యింత చరిత్ర వుంటే, తెలంగాణా ప్రజలు, ప్రజాసంఘాలు తెలంగాణా కౌల్దారీ చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికి కూడా వర్తింప చెయ్యాలనీ, ఆ విధంగా రెండు ప్రాంతాల కౌల్దారీ చట్టాలను ఒకే చట్టంగా సమన్వయ పరచాలనీ కోరారు. కాని రెండు చట్టాలను సమన్వయ పరుస్తానని మాటలు చెబుతున్నా, పై విధంగా తెలంగాణా కౌల్దారీ చట్టాన్ని ఆంధ్రకు కూడా వర్తింప చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేకపోయింది.

ప్రభుత్వ అభివృద్ధి

సమన్వయీకృత బిల్లు పేరుతో, తెలంగాణా కౌల్దారీచట్టంలోని అభివృద్ధికర అంశాలను, పూర్తి అభివృద్ధి నిరోధకంగా మార్చడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం.

10 లక్షల ఎకరాలు 60 వేలకు హరించుకుపోయిన ఘటన

ఆంధ్రప్రదేశ్ భూమి గరిష్ఠ పరిమితి చట్టంలోకూడా, హైదరాబాదు కౌల్దారీచట్టంలో పొందుపరచిన గరిష్ఠపరిమితిని చేర్చలేదు. హైదరాబాదు కౌల్దారీచట్టంలోని భూమి గరిష్ఠ పరిమితి నిబంధనల ఫలితంగా భూస్వాములు సుమారు 10 లక్షల ఎకరాలభూమి అనంగా మిగులుతుందనీ, దాన్ని భూమిలేని పేదలకు పంచిపెట్టడం వచ్చునని తెలియజేసింది. కాని సమన్యయ చట్టంపేరుతో యీ వత్తు ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరగడానికి ఒక చట్టాన్ని ఆమోదించారు. ఆ సమన్వయ చట్టం ఆమోదించిన ఫలితంగా, ఆంధ్రప్రదేశ్ మొత్తంపైనే 60,000 ఎకరాల మిగులు భూమి వుంటుందని మాజీ రెవెన్యూ మంత్రి కాననవలో తెలియజేశారు. తెలంగాణాలోని 9 జిల్లాల్లో నే హైదరాబాదు కౌల్దారీ చట్టం ప్రకారం 10 లక్షల ఎకరాలు మిగులుతుందని చెప్పిన తర్వాతనే, సమన్వయీకృత చట్టం ఆమోదించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని 20జిలాలలోను 60,000ఎకరాల భూమి మాత్రమే మిగులుతుందని చెప్పడం విచిత్రం. ఉభయప్రాంతాల చట్టాలను సమన్వయించిన తర్వాత భూస్వామ్య శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా యీ విధమైన ప్రకటనలు చెయ్యడం ప్రభుత్వానికి సిగ్గుచేటైన విషయం కాదా?

చట్టాల సమన్వయీకరణ పేరుతో భూస్వామికి కౌల్దారు చెల్లించ వలసినభూమి శిస్తును ప్రభుత్వం పెంచింది. రక్షిత కౌలారీ హక్కులను హరించడానికి ప్రయత్నించింది. భూస్వామి వ్యక్తిగతం సాగుచేసుకొనే భూ విస్తీర్ణం పెరిగింది. ఫలితంగా భూస్వాములు కౌల్దారుని భూములనుండి వెళ్ళగొట్టడానికి ద్వారం తెరవబడింది. ఈబిల్లుల ఫలితంగా ఆంధ్ర ప్రాంతంలో ఎంతమంది కౌల్దార్లకు లాభం కలుగవలసి వుంది. అలా చేయకపోతే మూడులక్షలమంది రక్షిత కౌల్దారు, 21,50,000 ఎకరాల భూమి వారి ఆక్రమణలో వుండనీ చెప్పి కబ్జా కేవలం బూటకంగా తయారవుతాయి. అట్టి మాటలు ఎవర్నీ మోసపుచ్చ జాలవు

సింగరేణి సమ్మె

(1 వ పేజీ తరువాయి)

మణల గురించి కార్మికులకు వివరించారు.

బెల్లంపల్లి, ఎల్లెందు, గోదావరి ఖని కొత్తగూడెం గనులలో సమ్మె పూర్తి జయప్రదంగా సాగుతున్నదని కార్యాచరణ సమితి ప్రకటించింది.

కొంతమంది కార్మికులు పనులలోకి వెళ్తున్నట్లు కొన్ని పత్రికలలో వస్తున్న వార్తలు పట్టి అపార కల్పనలని స్పష్టపరచింది.

అఖిలభారత ప్రధానకార్యదర్శి శ్రీ కల్యాణ్‌రాయ్‌సుందరి ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ హాలీడే వర్కర్సు యూనియన్‌లోనుండి సమిష్టి కార్యాచరణ కమిటీకి సౌహార్ద సందేశాలు అందాయి.

దీర్ఘకాలిక సమ్మె పోరాటానికి సన్నద్ధం కావలసిందిగా కార్యాచరణ సంఘం, కార్మికులకు విజ్ఞప్తి చేసింది. వ్యాయమైన కోర్కెలకోసం పోరాడుతున్న సింగరేణి కార్మికులకు సహాయ సహకారాలు అందచేయవలసిందిగా సోదర కార్మిక సంఘాలను కోరింది

పట్టణంలో హర్తాళ్

కొత్తగూడెంనుండి రాష్ట్ర రాజధానికి అందిన వార్తల ప్రకారం సింగరేణి గనుల కార్మిక సమ్మెకు సానుభూతిగా నేడు కొత్తగూడెం రామగుండం పట్టణ ప్రజానీకం ఈరోజు హర్తాళ్ జరిపారు. పారదర్శితం పూర్తిగా స్థంభించింది.

హానోయ్‌పై బాంబు దాడికి వియత్నాం నిరసన

హాంగ్‌కాంగ్, అక్టోబరు 26

హానోయ్‌పైనా చుట్టుప్రక్కల ప్రాంతాలలోను అమెరికా కిరాతక బాంబుదాడులను ఉత్తర వియత్నాం గర్హించింది.

ఈ బాంబుదాడులు యుద్ధ విస్తరణలో ఓ కొత్తమెట్టని విన్న విదేశాంగశాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

ఈ విషయాన్ని హానోయ్‌లోని నవజైనా వార్తాసంస్థ తెలియపర్చింది.

గత రెండు నెలలుగా బాంబు దాడులను విస్తృతపరచడం, దక్షిణ వియత్నాంలో అమెరికా సైనికులను పెద్ద సంఖ్యలో దించటం గమనిస్తే ఇటీవల డాన్‌నాంగ్ అడుతున్న శాంతి నాటకం ఒక ప్రక్క ప్రజలను వెర్రివాళ్ళను చేస్తూనే, రెండవ ప్రక్కనుండి యుద్ధాన్ని విస్తరించ చెయ్యటానికేనని అవగత మౌతోందని ఆ ప్రకటన తెలిపింది.

న్యూజిలాండ్ దుష్టాలోచన

వెల్లింగ్టన్ అక్టోబరు 26

దక్షిణ వియత్నాం ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభించేవరకు ఉత్తర వియత్నాంపై బాంబులను కొంతకాలం ఆపటం మంచిదని న్యూజిలాండ్ ముఖ్యమంత్రి హోలీయోకేనేటి రాత్రి పార్లమెంటులో తెలిపారు.

దక్షిణ వియత్నాంలో న్యూజిలాండ్ సైనికులను పంపే విషయం గురించి ప్రస్తుతం ఆలోచన సాగుతోంది.

అలా విరామివ్వటం అత్యంత ప్రమాదకరమైందని, ఒక్కొక్కప్పుడు అనుకోని పరిణామాలేర్పడాయని ఆయన అన్నారు.

కొత్త పంటలకు ధరల నిర్ణయం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 26

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే కొత్త పంటలకు ధరలనునిర్ణయిస్తూఒక ప్రకటన చేసింది.

మేలిరకం ధాన్యానికి క్వింటాలొకటి రు 55 ఉత్తమరకం ధాన్యానికి రు 70, మేలిరకం కుక్కింటాల్‌కు దియ్యం రు. 86.42 ఉత్తమ రకం దియ్యంకు రు. 101.31 వరకు నిర్ణయించింది.

ముతక ధాన్యం ధర క్వింటాల్ కు రు. 46 లు. ముతక దియ్యం క్వింటాలుకు రు. 72.61 నిర్ణయించింది.

తైచుంగ్‌నేటివ్, తైచుంగ్ 65, ఐ. ఆర్ 8 మున్నగు ఎక్కువ దిగుబడి యిచ్చే వంగడాలను ముతక ధాన్యాలుగా పరిగణిస్తారు. కాని వీటికి అవసరంగా క్వింటాలు ఒక్కింటికి రు 3 ఇస్తారు.

వ్యవసాయ అప్పులు పెరగడం వల్ల ప్రభుత్వం కనీస కంట్రోలు రద్దుచేస్తూ యీ ప్రకటన గావించింది.

ఎరకొన్నలు క్వింటాల్ ఒక్కింటికి రు. 47 పట్టుకొన్నలు రు. 52 వరకు సజ్జలు రు. 47 గాను, రాగులకు రు. 50 ల ధర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకటన నవంబర్ 10 వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

దశసూత్ర పథకానికి తిలోదకాలిచ్చే కుట్ర

కాంగ్రెస్ అధినేతల ప్రయత్నం

(విశాలాంధ్ర బ్యూరో విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 27

అఖిలభారత కాంగ్రెసు కమిటీ జూన్ సమావేశంలో రూపొందిన దశసూత్ర పథకం కేంద్ర మంత్రివర్గానికి, కాంగ్రెసు అధినేతలకు పచ్చివెలక్కాయలాగా తయారైంది. వర్కింగ్ కమిటీలోనూ, మంత్రివర్గంలోనూ మురార్ జీదాలు ఎన్నిపున్నా, బ్యాంకులు, ఏడేళ్ల బీమా, జనరల్ ఇన్సూరెన్స్ జాతీయకరణలాంటి కీలక కార్యక్రమాన్ని ఆదరణ గాధ్యం కాదని ఎగనాం పెట్టేందుకు తెరవెనుక రాజీబేరాలు సాగుతున్నాయని తెలుస్తోంది.

28 వ తేదీన జరగబోతున్న జబల్పూర్ ఆ. కాంగ్రెసుకమిటీలో నాయకత్వం దశతిరోగమన ఎంతకు ఆమోదం సంపాదించాలని తాపత్రయ పడుతున్నది.

ఇరవైయేళ్ళ కాంగ్రెసు పాలనలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను భగ్నం చేయడమే జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసువార్డీ పోవడానికి కారణమని, యువకసమ్మేళనాలు జూన్ సమావేశంలో నాయకత్వాన్ని విశదంగా విమర్శించాయి. కీలకం అమలు జరిపేందుకు దశసూత్రపథకాన్ని రూపొందించారు. ప్రజాధాజీని ప్రతిబింబించుతున్న ఆ ప్రతిపాదనలను వ్యతిరేకించే దమ్ములేక నాయకత్వం తాత్కాలికంగా తలవొంచింది.

తదనంతరం గుత్త వ్యాపార సంస్థలన్నీ దశసూత్ర పథకం అవరణమోగ్యం కాదని విరూపించేందుకు బృహత్ ఆందోళన లేవదీశాయి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు, మాజీ రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ బహిరంగంగా దశసూత్ర పథకానికి వ్యతిరేక ప్రచారాన్ని సాగించారు. మంత్రివర్గంలోని మురార్జీ గ్రూపు తోడ్పాటుతో కాంగ్రెసు కమిటీ సభ్యులను తరగతీయడం జరిగింది. శ్రీ యస్. ఎస్. మిశ్రా నాయకత్వాన 10 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు దశసూత్ర పథకాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయడమే సోషలిస్టు ధ్యేయానికి శ్రేయస్కరమని పేటు మార్చడం పై సత్యాన్ని నిరూపించుతుంది

మంత్రివర్గ సమావేశంలో తెరవెనుక జరుగుతున్న సన్నాహాలను గురించి అనేక వదంతులు రాజధాని నగరంలో వ్యాపించాయి. జగ్‌జీవన్ రామ్, దాదాపు దశసూత్ర పథకానికి అనుకూలంగా వున్నారనీ, మురార్జీ వ్యతిరేకమనీ, ప్రధాని ఇందిరాగాంధీ గోడ మీద పిల్లివాటంగా వ్యవహరించుతున్నదనీ కొందరంటున్నారు. ఐతే నబ్ కమిటీ ఈ విషయాన్ని వదలాలనే మితవాద ఈ చిక్కుల నుండి బయటపడేందుకు మంత్రివర్గమంతా సుముఖంగా వుందని ఒకానొక వర్గం వినిపించుతోంది. ఆయా ముఖ్యుల ప్రయోజనాలకు అనుగుణంగా ఈ వదంతులు బయలుదేరి వుండవచ్చు. కాబట్టి ఎంతవరకు నిజమో అంతా వేచుడం కష్టం.

రెండోవైపున దశసూత్ర పథకాన్ని అమలు జరపాలని హృదయ పూర్వకంగా కోరుతున్న కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు కొందరున్నారు. శ్రీ చంద్రశేఖర్ నాయకత్వాన ఈ గ్రూపు ప్రజానీకాన్ని కాంగ్రెసు పైపు మరల్చుకోడానికి ధ్యాంకులు జాతీయకరణ వగైరాను కీలకం అనుకూల ప్రచారం చేస్తున్నది. వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన అర్థశాస్త్ర పండితులు ఆమోదాన్ని వీరు సంపాదించ గలిగారు

కాంగ్రెసువర్కింగ్‌కమిటీ విస్తృత సమావేశంలో కాంగ్రెసు అధినేతలు జబల్పూరులో తాము అనుసరించాల్సిన ఎంతకు నిర్ణయించుకొంటారని తెలుస్తున్నది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ దశసూత్ర పథకాన్ని అమలు జరపాలనే కోరుతున్నాడని ఒకవర్గం ప్రచారం చేస్తున్నది. కాని అంతవరకైనా రాజకీయ కార్యక్రమాన్ని అమలు జరిపించడంలో శ్రద్ధనుగాని, పట్టుదలను గాని కామరాజ్ ప్రదర్శించలేదు కాబట్టి ఆ ప్రచారాన్ని నమ్మడానికి వీల్లేదు

ఐతే తెరవెనుక మంతనాలు తర్జనభర్జనలు ఒక సత్యాన్ని మాత్రం తేటతెల్లం చేస్తున్నాయి కాంగ్రెసు నాయకులు తీయని కబుర్లు చెబుతూ కాంయాపన చేయగలరు కాని సన్నగిరింది. కాంగ్రెసు వాగ్దానాలను నమ్మడాలు జనరల్ ఎన్నికలలో ప్రజలిచ్చిన తీర్పు యిచ్చారు. కాంగ్రెసు కమిటీలోనూ, పార్లమెంటరీ పార్టీలో నూ యింకా మిగిలివున్న ప్రజాస్వామ్యవాదులకు పైకం జబల్‌పూర్ సమావేశం తమనివ్వు కలిగించవచ్చు.

వియత్నాంలో అమెరికాకు చావుదెబ్బ

వెయ్యి మందికి పైగా నష్టం

సైగాన్, అక్టోబరు 26

వియత్నాం యుద్ధంలో క్రిందటివారం దక్షిణ వియత్నాంలో సంభవించిన నష్టానికి మూడురెట్లు అమెరికాకు జరిగిందని అమెరికా సమాచారం ప్రకారం తెలుస్తోంది.

1961 జనవరి 1 నుండి 14 వేల మంది అమెరికా వారు మరణించారు, 1 లక్ష మంది గాయపడటమో దాడి లెలియకపోవటమో జరిగిందని అమెరికా సమాచారం తెల్పుతోంది.

క్రిందటివారంలో 193 మంది అమెరికా పౌరులు మరణించారని 943మంది గాయపడ్డారని ఆ సమాచారంలో పేర్కొన్నారు.

దక్షిణవియత్నాం ప్రభుత్వానికి సంబంధించినవారు ఆవారంలో 355 మంది గాయపడ్డారు 81 మంది మరణించారు. ఇతర సహాయ దేశాలకు చెందిన 7 గురు మరణించారు. 23 మంది గాయపడటం జరిగింది.

పుష్కైన్ పైదాడి సందర్భంగా బుధవారం నాడు నష్టపోయిన మూడు విమానాలతోకలిపి మొత్తం ఏడు అమెరికా విమానాలు నాశనమయ్యాయని అమెరికా అధికారి తెలిపారు. ఏడుగురు పైలెట్లు జాడ తెలియటంలేదు.

బ్రిటన్‌కు 350 మిలియన్ల విదేశీమారకం

లండన్, అక్టోబరు 27

బ్రిటన్‌ను సందర్శించిన విదేశీయాత్రికుల వల్ల 350 మిలియన్ పౌండ్లు విదేశీమారకం లభ్యమైందని బ్రిటిష్ ప్రయాణ సంస్థ అధ్యక్షుడు నేడు ఇక్కడ తెలియజేశారు.

బర్లాండుకు చెందిన 3,184,000 ప్రయాణీకులవల్లవచ్చిన విదేశీమారకం మినహా యీ మారకం లభించిందని సంస్థ అధ్యక్షులు తెలియ జేశారు.

విశాలాంధ్ర మాసోత్సవం

నేటికి 2288 పెరుగుదల

కొత్తగూడెం

శ్రీ వి. గురుప్రసాదరావు అడ్వొకేట్

కొత్తగూడెం పట్టణంలో

4 సం॥ చందాలు * 1 అర్ధ సం॥ చందా * 5 మూడునెలలచందాలు

చేర్పించారు

శ్రీయుతులు గురుప్రసాదరావు, వెంకట్రావు, అమీర్‌ఖాన్, మరొక లాయరు బృందంగాకదలి విడికాపీలు 32 అదనంగా తిసికొనే ఏర్పాటు చేశారు.

పై 42 కాపీలుగాక, మిగతా 8 వరకు యీనెలాఖరులోగా పూర్తి చేసి 50 కాపీలు పెంచుటకు తీవ్రకృషి చేస్తున్నందుకు అభినందనలు.

సింగరేణి కాలరీ వర్కర్సుయూనియన్ కార్యకర్తలు తమకోటా 50 కాపీలు పూర్తిచేయాలి.

శ్రీ గురుప్రసాదరావుగారు 24 వ తేదీన పాల్వంచవెళ్ళి అక్కడ వారు కృషిచేసి 11మంది చందాదార్లను చేర్పించారు. ఇందులో 3సం॥ చందాలు 12 పేపర్లతో పాల్వంచలో కొత్తఏజన్సీ ప్రారంభించుటకు ఏర్పాట్లు చేసినారు.

* * *

విశాలాంధ్ర రెసిడెంట్ ఎడిటర్ శ్రీ వి. అంజయ్యరాజు స్థానిక పార్టీనాయకులు, గ్రామసర్పంచ్ శ్రీ కొల్లిపర వెంకటేశ్వరరావుగార్లు కలసి వీరంకిలాకు ఏరియాలో

4 ఆరుమాసాలు * 6 మూడుమాసాలు * 3 నెల చందాలు చేర్పించారు. 16 కాపీలతో వీరంకిలాకు ఏజన్సీ పునరుద్ధరించబడింది.

కరీంనగర్‌జిల్లా చెంజర్లనుండి శ్రీ రంగు రాజయ్యగారు 4చందాలు చేర్పించి, డబ్బుపంపారు.

కరీంనగర్‌నుండి శ్రీ పి చొక్కారావుగారు ఇప్పటికి 6 చందాలు చేర్పించారు.

నల్లగొండ జిల్లా 'కూర్నపల్లి'లో 5 కాపీలతో కొత్త ఏజన్సీ ప్రారంభించారు.

26, 27 తేదీలలో పత్రికలు పెంచిన ఏజన్సీలు

విజయపురి నార్త్	10	సిద్ధాంతం (వ. గోదావరి)	6
విస్సన్నపేట	1	పింగళాయగూడెం (నెల్లూరు)	22
బొందాయి	10	దండగిరి (చిత్తూరు)	5
నందిగామ (కృష్ణా)	13		32
నెల్లూరు	25		
చందాలు		వరంగల్	1
కృష్ణా	14	కరీంనగర్	6
గుంటూరు	3	కడప	1
పశ్చిమ గోదావరి	1	మహబూబ్‌నగర్	1
విశాఖపట్నం	1	ఖమ్మం	1
చిత్తూరు	3		35
అనంతపురం	3		

తాజా వార్త

తూర్పు విప్పర్రులో 36 చందాలు

తణుకు తాలూకా తూర్పు విప్పర్రులో ఈరోజు ఒక్క నాడే 36 చందాలు చేర్పించి, డబ్బు డ్రాఫ్టుద్వారా పంపామని, తాలూకా కమిటీ ప్రతినిధి పోస్టుద్వారా తెలియజేశారు.

వీటిలో 18 సంవత్సర చందాలు, 12 అర్ధ సంవత్సర చందాలు, రెండు 3 మాసాల చందాలు. మరొక చందాలు 4 వున్నాయి.

ఇంతవరకు కూలిదండు ఉద్యమంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, ముఖ్యులు ఈరోజునుండి విశాలాంధ్ర చందాలను పెంచే పనిలో నిమగ్నులైనారని వార్త. తణుకు పట్టణంలో 25 చందాలు ఈరోజు చేర్పించారు. మరో 25 చందాలు పైగా రేపు చేర్పించడానికి కార్యక్రమం వేసుకున్నారు.

తాలూకాలోని గ్రామాల్లో కూడా రేపటినుండి పెద్దఎత్తున చందాలు చేర్పించబోతున్నామని తాలూకా పార్టీ ప్రతినిధి తెలిపారు.

ఇంకా మాసం పూర్తి కావటానికి అయిదురోజులు గూడ నిండాలేవు. ప్రతి కార్యకర్త, ప్రతి శాఖ కేంద్రీకరించి. పట్టుదలతో తమతమ కోటాలను పూర్తిచేయ గోరుచున్నాం.

— జనరల్ మేనేజరు

క్రమపద్ధతిలేని పెట్టుబడుల: ఉత్పత్తిలక్ష్యాల కోతలూ

మేనేజిమెంటు అవకతవకలకు కార్మికులు బాధ్యులా?

సింగరేణిగనులయాజమాన్యం కుతర్కాలకు యూనియన్ అధ్యక్షుని సమాధానం

(విశాలాంధ్ర విలేకరి)

కొత్తగూడెం, అక్టోబరు 26

బొగ్గుగనుల పేరూరు పరిపాలనకు, అధ్వాన్నపు వెలువడిన ప్రతి సందర్భంలోనూ, సింగరేణి గనులకు, మీరాన్, బెంగాల్ రాష్ట్రాలలోని గనులకు మధ్యవున్న వ్యత్యాసాన్ని ఎరిగేలించి, ఆ మేరకు పరిహారం యివ్వకపోవడం అనవాయితీగా వస్తున్నదే. స్థిరపడిన కార్మికుల హక్కు అది. కార్మికులు దానిని వదులుకోబోరు అని సింగరేణి కాలరీస్ వర్కర్స్‌యూనియన్ అధ్యక్షులు డాక్టరు రాజబహదూర్‌గౌడ్ నేడిక్కడ విశాలాంధ్ర విలేకరికిచ్చిన ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

ఇది యించుమించుగా రెండు దశాబ్దాలుగా వస్తున్నది. 1949 లో డాడ కమిటి రిపోర్టువచ్చాక. తిరిగి 1954 లో మజాందార్ ట్రిబ్యునల్ అవార్డు సందర్భంలోనూ యిదే జరిగింది అని ఆయన వివరించారు. ప్రస్తుత మేనేజ్‌మెంటు గూడా యీ మాటాన్ని ఆమోదించి అందుకు అనుగుణంగానే నిర్ణయం చేసింది కాగా మేనేజిమెంటు యీ విషయంలో చేసే వాదనలను, ప్రదర్శిస్తున్న మొండితనానికి అర్థంలేదు అన్నారాయన.

కంపెనీ ఆర్థిక స్థితి

కంపెనీ ఆర్థికస్థితి అంతా ఏదో బాగుగావున్నదన్నట్లు మేనేజిమెంటు చేసే వాదనలైనాగా ఎనలేదు. అసంతృప్తి కల్పన; లేదా వారి స్వంత నష్టం కంపెనీ పెట్టుబడి 15 కోట్ల రూపాయలు. ఈ పెట్టుబడితో సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యం 30 లక్షల టన్నులు 1966 - 67 సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యం 50 లక్షల 74 వేల టన్నులు. నాడాలో ప్రణాళికాలంలో మరో 30 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తిని 80 లక్షల 34వేల టన్నులకు పెంచే పథకంవేశారు. ఆ పథకంలోభాగంగా 14 కోట్ల పెట్టుబడి పెట్టారు. ఈ పెట్టుబడి వినియోగంలోకి రాకుండా నిలిచిపోయి వుంది. దీనివల్ల యోగం, ఉత్పత్తి లేకుండా వున్న యీ పెట్టుబడిమీద కనీసం 70 లక్షల రూపాయల వడ్డీ చెల్లిస్తున్నది. కాగా వున్నట్లుండి ఉత్పత్తి లక్ష్యాన్ని తగ్గించివేశారు. ఇప్పుడు జరుగుతున్నఉత్పత్తి 40 లక్షల టన్నులు మాత్రమే. ఇందులోనూ, పెట్టుబడి నిరుపయోగంగా పడివుండటానికానీ అదనపు కార్మికుల దేమీ తప్పులేదు అని ఆయనవివరించారు.

పరిష్కారం?

పరిశ్రమను యీస్థితి నుండి బయటపడేసేందుకు మార్గం ఏమిటి? బొగ్గుధర పెంచడం గాని కార్మికులను త్యాగం చెయ్యమనడం గాని ముఖ్యాన్ని విగబట్టడంగానీ కాదు. ఉత్పత్తిలక్ష్యాన్ని పాటిస్తూ, ఉత్పత్తిని తగినంత పెంచేందుకు కనీసపు కృషి చేయాలి

మన దక్షిణ భారత దేశంలో సింగరేణి గనులకు కీలక స్థానం వుంది. ఈ పరిస్థితి మార్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం తన నవిహారాయంలో ఒక ప్రత్యేక శాఖను గూడా ఏర్పాటు చేసింది. ఈ పనివాళ్ళిని నడ్పుతూ యోగ్యవరమైనకంపెనీ ఏది.

ఈ స్థితిలో కార్మికులూ వారికి నాయకత్వం వహిస్తున్న బలమైన కార్యాచరణ సంఘమూ, బెంగాల్, మీరాన్ గనులకూ, యీ గనులకూ ఎదో వున్న వ్యత్యాసాన్ని పాటించాలని, ఆ మేరకు వేతనాన్నే గూడా నష్టపాటు వుండాలనీ కోరుతున్న కోర్కెలు పూర్తిగా న్యాయసమ్మతం. ఈ కోర్కెలు ఏదో వరకు నమ్మి కొనసాగి తీరుతుంది. 40 వేలమంది సింగరేణి గనుల కార్మికులు ప్రారంభించిన నిరవధిక సమ్మె నేటికి 7 రోజులుగా కొనసాగుతూవుంది.

రహస్య నాగాల కొత్తప్రభుత్వం

అధ్యక్షునికి సర్వాధికారాలు: పార్లమెంటు రద్దు

కొహిమా, అక్టోబరు 26

రహస్య నాగా ఫెడరల్ ప్రభుత్వం అధ్యక్షులు మానీ నేను పార్లమెంటు నిర్ణయం ప్రకారం అని, అధికారాలు తన హస్తగతం చేసుకుంటూ రహస్య పార్లమెంటును, మంత్రిమండలిని తొలగిస్తూ ఒక వక్రికా ప్రకటన విడుదల చేశారు.

శ్రీ మానీయా అయిదుగురు సభ్యులున్న సలహామండలిని నియమించారు. వారిలో రామ్యో (మాజీ అధికార కార్యదర్శి) కలుబట్సుబె (మాజీ ప్రధాని). చుంబె మోమ్మోతీ, మాదాన్, నెవాక్‌లు ఉన్నారు.

అధికారాన్ని చేపడుతూ అధ్యక్షుడు నాగా ప్రజలకు ఒక సందేశాన్ని విడుదలచేస్తూ నాగారహస్యసిద్ధాంతంలో మార్పుండ దన్నాడు. నాగాలాండ్‌లో శాంతికొరకు తన ప్రభుత్వం కృషిచేస్తుందన్నాడు

దేశానికి దక్షిణ పొంచుకున్న కొందరు నాగాలను గురించి తెలుపుతూ నాగాలు ఆయుధాలను వ్యతిరేకించే ఎట్టి ఒప్పందాలు జరుగవన్నాడు. ఫెడరల్ ప్రభుత్వంచే నిరసింపబడ్డ రహస్య నాగాలకు క్షమాదానం చేస్తూ ఆయన ప్రకటించాడు.

1961 అక్టోబరు 26 నుండి ప్రభుత్వానికి చెందిన అన్ని అధికారాలను తాను హస్తగతం చేసుకుంటున్నానని ఇదివరకే విజ్ఞప్తిని జారీచేశారు అని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మండలి, కాబినెట్ లోనూ అనేక రహస్య పార్లమెంటు సభ్యులు తాత్కాలికంగా రద్దుచేయబడ్డాయి. కొత్త ప్రభుత్వం పరిపాలనా వివరాలు త్వరలో ప్రకటించబడుతుంది ఇది నాగా వక్రికలో అధ్యక్షుడు వివరించిన అయన తన ప్రకటనలో పేర్కొన్నాడు.

గుంటూరు అగ్రహారం వేదల విజయం

దేవస్థానం మాన్యం కొనుగోలుకు 81½ వేల రూపాయలు ఉచితంగా ప్రభుత్వ మంజూరు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, అక్టోబరు 27

గుంటూరు ఆనందతీర్థ అగ్రహారంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాన్యంలో గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్న పేద ప్రజానీకానికి ఆ మాన్యం కొనుగోలుకు ప్రభుత్వం రు 81,520 లు ఉచితంగా మంజూరు చేసింది

గత 30 సంవత్సరములకు పైగా హరిజనులు, హరిజన క్రిస్టియన్లు, వెనుకబడిన తెగవారు ఆనందతీర్థ అగ్రహారంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి మాన్యంలో యిండ్లు వేసుకొని నివసించుచున్నారు మాన్యం విస్తీర్ణం సుమారు 8 ఎకరములు.

1957-1958 సం. మాన్యంలో వున్నవారు గృహనివాసుల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, వారు యిండ్లు నిర్మించుకొనుటకు మాన్యాన్ని ఉచితంగా యివ్వాలని కలెక్టరును అర్థించి పెట్టుకొన్నారు. వారి కలెక్టరు ఎకర 1కి రు. 3000/- చొప్పున ధర నిర్ణయించి ఆ మాన్యాన్ని ఎక్స్‌పోజ్ చేయుటకు డబ్బు కడుపని సంఘాన్ని కోరారు. తరువాత 1957 నుండి 1961 వరకు రు. 18,520 గృహనివాసులవద్ద వసూలుచేసి ప్రభుత్వ బజానాలో డిపాజిట్ చేయుట జరిగింది.

గృ

విశాలాంధ్ర

ఉత్తరప్రదేశ్ సంక్షోభ పరిష్కారం

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఎదుర్కొన్న సంక్షోభం ప్రస్తుతానికి పరిష్కారమైంది. అక్టోబరు 15 న రాజీనామా చేసిన అయిదుగురు కె. యస్. పి. మంత్రులు ఇద్దరు కమ్యూనిస్టు మంత్రులు తమ రాజీనామాలను ఉపసంహరించుకున్నారు. 2 రూపాయల లోపు శిస్తు వుంచే రైతులకు శిస్తు రెమిషన్ ఇచ్చేందుకు డిటెన్షన్ చట్టం క్రింద పట్టబడిన కేసులన్నిటిని పరిశీలించేందుకు ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ అంగీకరించారు

కనీస కార్యక్రమంలోని ఈ రెండు అంశాలను అమలుజరిపే విషయంలో ముఖ్యమంత్రి ఇంతకాలం అవలంబించిన మొండి వైఖరిని విసర్జించినందువల్లనే ఇప్పటికి ఈసంక్షోభం పరిష్కారమైంది.

ఈ ఉదంతంద్వారా ప్రజాతంత్ర ప్రతి పక్షాలు కొన్ని గుణపాఠాలు గ్రహించవలసిందే.

కాంగ్రెసేతర మంత్రివర్గాలు అనేక పార్టీల కలయికతో ఏర్పడినవి పశ్చిమ బెంగాల్. కేరళలలో వామపక్షపార్టీల ప్రాబల్యాన్ని, ఉత్తరప్రదేశ్‌లాంటిచోట్ల జనసంఘంవంటి మతవాదశక్తులకు ప్రాబల్యం హెచ్చుగాఉంది.

ఆరు నెలల క్రితం కాంగ్రెసు వ్యతిరేక ప్రజాపెల్లుబ వలితంగా క్యామ్నాయ మంత్రివర్గాలు ఏర్పరచే అవకాశంఏర్పడినపుడు జనసంఘంవంటి మతవాదపార్టీలు సైతం, ప్రజలకు తక్షణ సమస్యల పరిష్కారానికి దోహదకరమైన కనీసకార్యక్రమాన్ని ఆమోదించాయి. కాంగ్రెసునుండి విడిపడిన చరణ్‌సింగ్‌వంటి మాజీ కాంగ్రెసువాదులు సైతం కనీస కార్యక్రమానికి అంగీకరించారు

కాని ఆ పిమ్మట, ప్రజాపెల్లుబ వెనుకడుగు వేసిందనే భ్రమతో లేక తమకు సంఖ్యాబలమున్నది గనుక తమమాట నెగ్గుతుందనే ధీమాతోనో కనీస కార్యక్రమంలోని అంగీకృత అంశాలను పలువురచ నిరాకరించారు.

ఈ కారణంవల్లనే ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలోని వామపక్షశక్తులైన సంయుక్త సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీలు - ఈ కీలక అంశాలపై రాజీనామాచేసి, మంత్రివర్గంపై ప్రజాతంత్ర వత్తిడి యోగించవలసి వచ్చింది. పదిరోజుల సంక్షోభానంతరం చరణ్ సింగ్ తన మొండివైఖరిని విడనాడడం, ఉత్తరప్రదేశ్‌లో ప్రజాతంత్ర వామపక్షశక్తులు సాధించిన విజయంగా చెప్పవచ్చు.

ఇటి పరిణామం సాధ్యమనీ, వాంఛనీయమనీ, విశ్వాసం, అవగాహన లేనందున, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మార్క్సిస్టుపార్టీ, యస్. యస్. పి కమ్యూనిస్టు పార్టీలపై మొదటినుండి దాడిచేస్తూ వచ్చింది. మంత్రి పదవులపై ఆశతో ఈ పార్టీలు ప్రవర్తిస్తున్నాయంటూ విమర్శిస్తూ వచ్చింది.

మరొకవైపున కాంగ్రెసుపార్టీ, ఆ పార్టీకి చెందిన పత్రికలు తరగుత్తవర్గాలు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పతనం భాయమైనట్లే అల్పసంతోషం ప్రకటించాయి అందుకుగాను చాటుమాటుగా పన్నే ప్రయత్నాలు చేశారు

ఈ ఇరువర్గాల కుహకాలు భగ్నమై ఉత్తరప్రదేశ్ మంత్రివర్గసంక్షోభం పరిష్కారమైనది. ముఖ్యమంత్రి వైఖరిలో ప్రజాతంత్ర దృక్పథం మార్పు స్వల్పంగానైనా వచ్చింది.

కాగా ఇదిచాలా స్వల్ప విషయం. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం లేవనెత్తిన వాగ్దానాలను అమలుజరుపుతూ, కాంగ్రెసు పాలనకంటె భిన్నమైన, ప్రజలకు లాభకరమైన పరిపాలన ఏర్పరచవలసి వుంది. కనీస కార్యక్రమంలోని అంశాలను అమలు జరిపేందుకు, ఆ మంత్రివర్గంలోని వామపక్ష శక్తులు ముఖ్యంగా యస్ యస్. పి. కమ్యూనిస్టుపార్టీలు కలసి కట్టుగా కృషిచేసినప్పుడే ఈ పరిణామం అర్థం అదే ఉత్తరప్రదేశ్ ఘటనలనుండి వామపక్షపార్టీలుగ్రహించవలసిన గుణపాఠం

తిరిగి ఇజ్రాయిల్ దురాక్రమణ

ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యల ఫలితంగా తిరిగి పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డది.

తన డిస్ట్రాయర్ నౌకను ఈజిప్టు నడుమ దజలాలలోకి పంపి ఏజ్ పడమర గట్టున ఉన్న ఈజిప్టు నూనె శుద్ధి కర్మాగారాలపై కాల్పులు కొల్పి ఇజ్రాయిల్ కవ్వింపు చర్యలు సాగించింది. సేనలు ఇందుకు తీవ్రంగా ప్రతిఘటించటం ద్వారాను తమలోకి వచ్చిన ఇజ్రాయిల్ డిస్ట్రాయర్ నౌకను ముంచివేయటంద్వారాను ఇజ్రాయిల్ దురాక్రమణకు తగు గుణపాఠం చెప్పాయి.

సూయజ్ తూర్పు గట్టున ఇజ్రాయిల్ సేనలున్నంతవరకు సిరియా ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంటుంది సూయజ్‌కాలువ వదే ఉంటుంది తిరిగి పోరాట ప్రజ్వలన ప్రమాదమూ నిరంతరంటూనే ఉంది

సూయజ్ కాల్వ మూతపడిన ఫలితంగా పాశ్చాత్య రాజ్యాల వ్యాపారాలకు ఎంతో నష్టం వస్తున్నది. భారతదేశం వంటి దేశాలు కొంత ఇబ్బందికి గురి అవుతూన్నమాట నిజమే కాని సామ్రాజ్యవాదానికి సైతం కొరత వస్తూనే ఉన్నది

సూయజ్ కాల్వ తూర్పు గట్టున ఇజ్రాయిల్ సేనలున్నంతవరకు సూయజ్ కాల్వను తెరిచే సమస్య లేదని ఈజిప్టు అధ్యక్షులు స్పష్టం చేశారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులకు గురైనప్పటికి సర్వం సహాధికార పరిరక్షణను ఏ స్వతంత్ర దేశమూ వదలజాలదు. కనుకనే ఈజిప్టు ఈ సమస్యపై సహజంగానే పట్టుబిగిని అవలంబిస్తున్నది

సూయజ్ కాల్వ తిరిగి రాకపోకలకు తెరవబడాలని వాంఛించే దేశాలు, ఇజ్రాయిల్ దురాక్రమణ నిర్మూలనకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవటం అవసరం. దురాక్రమణద్వారా లభించిన తాత్కాలిక విజయాలతో గర్వించి ఉన్న ఇజ్రాయిల్ ఆటకట్టించవలసి ఉంది.

అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ వంటి పాశ్చాత్యరాజ్యాల వ్యాపారాలకు ఎంతో నష్టం వస్తున్నప్పటికి తన దురాక్రమణ ధోరణిని కొనసాగిస్తున్నది. లేనిపక్షంలో ఏనాడో ఇజ్రాయిల్ వెనకడుగు వేసేది

దురాక్రమణ అంతమైన పిమ్మట పశ్చిమాసియా సమస్యకొక రాజకీయ పరిష్కారం కొరకు కృషిచేయటానికి సైతం ఈజిప్టు తదితర అరబ్ దేశాలు సంసిద్ధత వెలిబుచ్చాయి. ఐనప్పటికీ ఇజ్రాయిల్ వైఖరిలో మార్పులేదు

పశ్చిమాసియాలో తిరిగి ఎట్టి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినా, అందుకు ఇజ్రాయిల్. దానిని బలపరుస్తున్న పాశ్చాత్య రాజ్యాలే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది

పశ్చిమాసియాలో జరిగిన పోరాట విరమణ ఉల్లంఘనలను ఖండిస్తూ తాజాగా భద్రతా సమితి ఏకగ్రీవంగా తీర్మానించింది రాజకీయ పరిష్కారం కొరకు కృషి చేయవలసిందిగా. ఉభయ పక్షాలకు విజ్ఞప్తి చేసింది

ఈ తీర్మానాన్ని ఇజ్రాయిల్ చేత చిత్తశుద్ధిగా అమలు జరిపించే బాధ్యత సామ్రాజ్యవాద రాజ్యాలపై ఉంటే అలా జరిగితేనే పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి ప్రాతిపదిక ఏర్పడగలదు

వినుకొండ తాలూకాలో కాటక పరిస్థితుల తీవ్రత

[గుంటూరుజిల్లావినుకొండతాలూకాలో ఈనెల 13 నుండి 24 వరకూ పర్యటించి, ఆ తాలూకా ప్రస్తుత పరిస్థితుల గురించి వివరిస్తూ జిల్లా వ్యవసాయకార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి కృపానందం వ్రాసిన వ్యాసం ఈ దిగువ నిస్తున్నాం:]

శ్రీ

బొడ్డు కృపానందం

ప్రధాన కార్యదర్శి
గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం

వినుకొండ తాలూకాలో 2 మాసాల నుండి వర్షాలు లేక వేసిన పైరు ఎండిపోయి రైతాంగం, వ్యవసాయ కార్మికులు దుర్భర పరిస్థితులో అలమటిస్తున్నారు. తినడానికి తిండిలేక, జీవించడానికి పనులు దొరకక వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్ళే ప్రయత్నాలలో వున్నారు. దీనికితోడు అకుగాలం తమ బోడ్డు పాలు లేనుకుంటున్న ఇంకను సాగువార్లమని చెప్పుకొంటూ భూస్వాములను స్వాధీనం చేయడానికి భూస్వాములు ప్రయత్నిస్తున్నారు.

ఈతాలూకాలోని ఈపూరు బ్లాకు, ఈపూరు, ఇనుమెళ్ళ, శిరుపాలెం, మేళ్ళచాగు, బొమ్మరాజవల్లి వెల్లటూరు, కనుంచర్ల, గుండ్లపల్లి, ఇండ్రకీల, వేల్పూరు, పొట్లూరు, వగైరా గ్రామాలలోను అట్టే వినుకొండ బ్లాకులో కావుమంచి, పట్టపు ఇండ, కంతర్ల, ఏనుగుపాలెం, నూజెండ, చీకటిగల పాలెం, నరిగెడ్డ వగైరా గ్రామాలలో వ్యవసాయం సరిగ్గా జరగకపోవడం మొదటి వర్షములకు పట్ట కొర్ర, జొన్న, పెసలు, తెగ, అనుమాలు, కంది వగైరా పైర్లన్నీ పూర్తిగా వేసినారు. ఈ పైర్లు వేసినతరువాత రెండు, రెండు వర్షములు తప్ప ఇంతవరకు వర్షములు లేవు

అందువలన ఈ పైర్లు ఈ రెండు మాసముల నుండి ఎండిపోవడానికి పెరుగుతూవచ్చినవి. ఎక్కడైనా కాస్త సారవంతంగా వున్న కొద్దిపాంతములలో మాత్రమే స్వల్పమైన రీతిగా పండినవి. ఈ తాలూకాలో ఎక్కడైనా రెగడిపుట్టినదంటే అది నల్లగడ్డ వంకు అనిచెప్పడమూ కష్టమే. దాదాపు తాలూకాలో ఎర్రభూమి, కొంతప్రాంతము, కొండలోయ భూములు వగైరా భూములలో వేసిన పైర్లు పూర్తిగా మాడిపోయినవి. కొన్నిచోట్ల గొర్లమేతకు ఉపయోగపడినట్లుగా వున్నది. మెట్టపైర్లను వంటజంచినంతవరకు అన్నిచోట్ల అర్థాన్నమగా వున్నది. కంది, ఆముదాలు యిక వర్షమురావే తప్ప పండవని రైతాంగము భయపడుచున్నది.

పైరపంటవేయుటకు శేషించిన భూమిని, దుక్కులు దున్ని వర్షం ఎప్పుడు వస్తుందాయని యిప్పటి వరకు ఎదురు చూస్తున్నారు. నూరిసా మొదలగు పోయిన వర్షమువస్తే ఆశపడరు. అన్నిప్రాంతాలలో పైర ఎండిపోగా పరిగి, పైరుపోన్న ఎదబెట్టుచున్నారు. తాలూకాలో కొనపాగాను, నాటుపాగాను, వేసేభూములు వేల్పూరు, అంగలూరు, కొడుమంచి, కొడ్డిగా పిట్టంబండ గ్రామ ప్రాంతాలలో కొంత భూమిలో మాత్రమే నీరాశతో వేయుచున్నారు.

తాలూకా మొత్తంగా చూస్తే, ఇప్పటికి వండిన పునాస, గతంలో బాగా వండిన పోట 1 ఎకరానికి 4 బస్తాలయితే, ఈసారి పునాసపోట 1 ఎకరమునకు 1 బస్తా మాత్రమే వండినది. అట్టే జొన్న, కొర్ర కూడ ఇంతకన్న తక్కువే వండినది.

చెరువు క్రింద మాగాణి

తాలూకా మొత్తంగా చెరువుల క్రింద సాగయ్యే మాగాణి భూమి ప్రస్తుతం అందిన సమాచారాన్ని బట్టి దాదాపు 18 గ్రామాలకు సంబంధించి 20000 ఎకరములు సాగవుచున్నట్లు తెలియవచ్చింది. వివిధ కంతల క్రింద చెరువు క్రింద సాగు భూములు 3500 ఎకరములు.

దొంతపాడు	3000
నూజెండ్ల	2000
వెల్లటూరు	1000
జనపాలు	1000
దోసూరు గుండం	1000
ఈపూరు	1000
తలార్లపల్లి	1000
కొప్పెర్ల	1000
కొండముట్ల	500
తిమ్మాపురం, అంగలూరు	500
మేళ్ళచాగు	500
ఇండ్రకీల (గుండుపల్లి)	500
కనుమల చెర్వు	500
చేబుదిర్ల	500
కంతరంపాడు	500
కాకుమంచి	1000
వేల్పూరు	500
గుమ్మనంపాడు	500

పైనఉదహరించిన మొత్తం 20,000 ఎకరములకు మొదట పడిన వర్షపు నీటితో నాట్లు వేశారు. ఇండ్రకీల చెరువు క్రింద వున్న 500 ఎకరములు అనడం నాట్లే వడకపోవుట మరి విచారించ దగిన విషయం. ఈ చెరువుల్లో ప్రమాణం గతంగా నీరు బాగా పోయి 10 రోజుల నుండి నీరులేక నీటిమట్టం వారి ఈ పైరు వండుతూ ఎండుతూయని రైతులు భయ భ్రాంతులగుచూ వర్షం కొరకు నీటి కన్నులతో ఎదురు చూచుచున్నారు.

కాని పైనుదహరించిన చెరువులలో కంతర్ల, కొడుమంచి, వేల్పూరు చెరువులను మాత్రము సాగార్జున సాగర్ కాలువ నీరును నీటితో నిండగా పై ఆయకట్టుల వారు ప్రతి రోజు పొలములతో పాలు మట్టి పెట్టుకున్నారు. చెరువులలో నీరులేని గ్రామముల పరిస్థితి ఇక చెప్పనలవిగాదు.

పశుగ్రాసం కొరత

తాలూకాలో మొత్తంగా చూస్తే పశువులకు పశుగ్రాసం కొరత ఎక్కువ. గొర్రెలమందలు, ఆవులు, గేదెలు మున్నగు పశుసంపద విషయంలో అన్ని తాలూకాల కంటే ఈ తాలూకాకు ప్రత్యేకత వున్నది. ఇప్పుడు అకాల కొండలు దీనికి భంగకరంగా కారణమైనవి యున్నది. అందువల్ల ఈ ప్రాంతానికి తెగారి, రేపల్లె, దావల్ల వగైరా ప్రాంతాల నుండి పేలాడి పశువులు దీపపుకు వస్తూ వుంటాయి. ఈ పశువులకు దీర్ఘకాలంగా వర్షాలు లేనందున అంగడికి, వెల్లటూరు రావులూపురం, మేళ్ళచాగు ప్రాంత అడవి కొండల ప్రాంతములలో మేతలేక ఎక్కువుగా పశువులు నశించినవి. ఇక గ్రామీణ ప్రాంతాలలో దీర్ఘకాలం వర్షములు లేనందున అల్పమిస్తూగా పెరిగి మాడుచున్న పైరు మరొక సారం తన్న పశుగ్రాసం దక్కేట్టుగా లేదు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో పశువులకు మేత లేక, ఆర్థిక దుస్థితికి లోనై పశువులను అమ్మి ప్రయత్నము జరుగుచున్నది. ఇక ముందుముందు ఈ పశువుల పరిస్థితి ఏమౌతుందో తెలియకున్నది. పశుపోషణకు సంబంధించి నైనా వర్షములు పడుననే గంపెడంత ఆశతో ఎదురు చూచుచున్నారు.

బంజరు భూములు

తాలూకాలో పారెడు బంజరు పేలాది ఎకరములు వున్నది. కొండ అంచులందు, పారెడు దిగువప్రాంతాలలో ఇండ్రకీల, మెకలదిన్నె, వెల్లటూరు, నాయుడుపాలెం, రావులూపురం, రేమిడిచెర్ల, మేళ్ళచాగు, హనుమాపురం, గుమ్మనంపాడు, లొల్లాపల్లి, ఇనుమెళ్ళ, బొమ్మరాజవల్లి వగైరా పారెడు ప్రాంతములలో వెల్లటుట్టలేక, సాగుపనులాయకీయైన దాదాపు 10,000 ఎకరములబంజరు, పారెడు పీడుతో వడాపుగానున్నది. ఇది సాగుచేయువారికిపారెడ్డుపిట్టచేంటువారి విలంగనలు ప్రతిబంధకముగా మన్నవి. ఈ బంజరును వెంటనే రిసర్వ్‌గా మార్చి ఆయా ప్రాంత పేదలకు పాగుకు యివ్వటం జరగాలన్న ఆశాన దుస్థితికి నివారించుటకు ఎంతైనా అవసరం.

ఇంకా పూర్వమునుండి సాగు చేయుచున్న బంజరులు గాంధీనగరం, కనుమలచెర్వు, క్రొత్త గాంధీనగరం మున్నగు ప్రాంతాలలో పెనన్సీ సొసైటీ పేరుతోసుమారు 600 ఎకరములు, మేళ్ళచాగు, రెడ్డిపాలెం, హరిజనులు, ముత్తరాసి వగైరా వారిపేర పెనన్సీ సొసైటీ క్రింద 600 ఎకరములు ఇండ్రకీల డి. పి. లాండ్ సొసైటీపేరుతో దాదాపు 100 ఎకరములు, ఈ విధంగా తదితర సొసైటీలపేరదాదాపు 3000 ఎకరముల బంజరుసాగుచేయుచున్నారు. ఇంకాగాను, దొంక, రొట్టలు వగైరా బంజర్లు పెదకంచర్ల, ఏనుగుపాలెం, పొట్లూరు, వేల్పూరు, కొత్తపల్లి, ఉప్పరపాలెం, పద్దేలగుంట, వెల్లటూరు, ఇనుమెళ్ళ, శిరుపాలెం, బొమ్మరాజవల్లి, మేళ్ళచాగు గుమ్మనంపాడు హనుమాపురం, ఇండ్రకీల, కొత్తలూరు, నూజెండ్ల, వగైరా గ్రామాలలో, తాలూకాలో ప్రతి గ్రామంలో కనీసం 50 ఎకరముల మేరలు 100 ఎకరముల వరకు మాకంచిన సమాచారమును బట్టి మొత్తంమీద, 6000 ఎకరముల బంజరు సాగుచేయుచున్నట్లు తెలియుచున్నది. సొసైటీల క్రింద గాని, తదితర సాగు బంజరుగాని 9000 ఎకరములున్నట్లుగా మాకు సమాచారమందినది. దీనా ఈ బంజర్లు పూర్వమునుండి సాగుచేస్తూ, శిస్తు పెన్షనులు కడుతూన్నా ఇప్పటికీ పట్టాలు యివ్వని బంజరుదారులు వున్నారు. కొన్ని ప్రాంతములలో పెనన్సీ పేరుతో పెద్దలు బంజరు సాగుచేస్తున్నారు. ఆసక్తులు, గ్రామాలకాళ్లుపెట్టే యిబ్బందులు గ్రామాలలో భూస్వాముల పోట్లాటలు వగైరా కారణాలు ఉన్నవి. ఉప్పరపాలెం మధ్యలో సాగు దోరంబోతు పురాణ 100 ఎకరములున్నది అందులో సుమారు సాగుకు పీలుగాయున్న బంజరు దాదాపు 25 ఎకరములు. ఉప్పరపాలెపు పేదలు గత 6, 8 సంవత్సరముల నుండి, పొరములు పొందుచు, శిస్తులు వగైరాలు, నందిస్తూ, ఎండిన చెర్లించుచూ సాగర్ నీరు వస్తుందనే ఆశతో నేడు కాకున్నా ఉత్తరోత్తరైనా తమ కిష్టంగుంటాననగా పోయిందనే ఆశతో భూమిని కలిపిపట్టుకొని యున్నారు రాని వారం రోజుల కీలక కొత్తపట్ట మురనలు బస్తా భూమిలో వెంకట కృష్ణయ్య నుద్దేశించి హైదరాబాద్ ప్రాంతం నుండి పొలములను కొనాలనే పేరుతో పట్టి కొచ్చిన్నారా ఇట్లు కొనుక్కొని వచ్చినవారు వున్నారు. రామారావనే భూస్వామి ఉప్పరపాలెం పేదలు చిరకాలం నుండి సాగుచేయుచున్న పదుచు భూమిని దురాక్రమణ చేసి గట్లు పోయించి సాగువారులను బెదిరించి వెళ్ళగొట్టుటకు ప్రయత్నించగా, తమ భూమిని రక్షించుకొనుటకు 4 రోజుల క్రితము భూమిలో వేసిన గట్లను కొదగగొట్టి మామూలుగానే ఉప్పరపాలెంసాగుదారులు సాగుచేస్తున్నారు. ఇదిగాకుండా భూస్వాములు, కొత్తపట్టాలు పట్టుచుండడంవల్ల తులతో దాదాపు 60 మంది తక్కువ, తక్కువ, తక్కువ కలిగిన ఉప్పరపాలెం సాగుదార్లు పైకి దౌర్జన్యంగా బయటదేరి భూమివదలు పోయినారు. వీరిలో సాగుదార్లు ఈ విషయం తెలిసినూ, కొండడు గ్రామంలో లేనందున ప్రతిస్పందించ, అరోజు వెళ్ళలేదు. కాని సాగుదార్లు భూములవద్దకు వెళ్ళవున్నట్లయితే, భూస్వాములకు వీరు సాగుదార్లకు పెద్ద సంఘర్షణ జరిగి ప్రాణాలకే ముప్పు కలిగే పరిస్థితి ఏర్పడి వుండేది. ఈ రకంగా ముప్పుకి దౌర్జన్య పద్ధతులతో ఉప్పరపాలెం సాగుదార్లను భూమి నుండి వెళ్ళగొట్టుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ యిప్పటికి తమ పెనుక కాసు పెంగళరెడ్డి ప్రభృతుల మద్దతు వున్నదనే అహంకారముతో ఈ దుష్ట ప్రయత్నాలు చేయుచున్నారని తెలుస్తూంది.

ఈ విధంగానే కడదెంగుంట గ్రామానికి సంబంధించిన ఈ పూరు బ్లాక్ పైన ప్రతిదెంటు పద్దతుకో. దాదాపు 10, 12 సంవత్సరముల నుండి కాలాన్నర్తు కుంటపద్దతిన్న 150 ఎకరముల భూమిని సాగుచేసుకుంటున్న లంబాడీలందరి వారిని. ఆ ప్రాంతమునుండి వెళ్ళ గొట్టాలనే దుష్ట ప్రయత్నముతో కొందరు దుండగులు వచ్చి సుగులిచ్చి దౌర్జన్యము చేయగా వారు అక్కడతో ఎదురు తిరిగి వారి హక్కును కాపాడుకొనుటకు పిలవడ్డారు. ఇది తెలిసిన ఈపూరు బ్లాక్ పైన ప్రతిదెంటు ఈ భూములను అక్రమించుటకు వీలుగాక సుగులిచ్చి పోలీసుల ప్రాపకంతో తప్పుడు కేసులు బనాయించి పోలీసు స్టేషనుకు అరెస్టుచేసి తీసుకొని రావడం. వారు తాలూకా మీద విడుదల కావడం. ఈ రకంగా సాగుదార్లపై, వారి వాళ్ళకు గ్రామపెద్దలన్నా పూరుకొంటున్నారు. గనుక ప్రభుత్వమువారు ఈ ప్రాంతములలో పేద సాగుదార్లపై జరుగుతున్న దౌర్జన్య ప్రయత్నాలను అరికట్టి, పూర్వమునుండి అనుభవిస్తూలకోర్టు అనుభవమును జూపుచేయుచున్న పేద సాగుదార్లకు తగిన రక్షణనుకల్పించి వారి భూములు వారికిదక్కేటట్లు చేయ వలసినదిగా కోరుతున్నాము. దేనికో సరస భూములు మీద జరుగుతున్న దౌర్జన్యాలకు ప్రభుత్వమే కారణమని నమ్మవలసి వస్తుంది.

వ్యవసాయ కార్మికుల ఆర్థిక దుస్థితులు

తాలూకాలో వ్యవసాయ కార్మికుల దుర్భర స్థితులు గమనించి వస్తుంటే వేదనగా వున్నవి. వారి జీవనస్థితి అగమ్యగోచరంగా లేదు. అప్పులు తీర్చలేక వందలు, వందల కుటుంబాలు వ్యవసాయ కార్మికులు వలసలు పోతే ఉద్యోగాలు లేవు. ఉన్నవారు వ్యవసాయ కార్మికులు కనుక దొరకక అప్పులు పుట్టక, తిండి గింజలు లేక వలసలు పోతున్నారని ఇతర ప్రాంతాలకు (మిగతా కథ పేజీలో)

అక్టోబరువిప్లవస్వర్ణోత్సవాన్ని పర్వదినంగా జరపండి

విజయవాడ పట్టణ కమ్యూనిస్టుసమితి పిలుపు

విజయవాడ, అక్టోబరు 27

ప్రపంచంలో తొలి శ్రామిక ప్రభుత్వాన్ని నెలకొల్పి, ప్రపంచంలో శాంతి - అభ్యుదయాలకోసం అంకితమైన సోవియట్ అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవాలను పర్వదినంగా జరపవలసినదిగా కోరుతూ విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి సర్వప్రజానీకానికి పిలుపిచ్చింది.

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి విస్తృతసమావేశం మొన్న శ్రీ రామారావు అధ్యక్షతన జరిగింది.

సోవియట్ అక్టోబరు మహా విప్లవ 50 వ వార్షికోత్సవాన్ని పట్టణంలోని అన్నిగ్రామాలలో జరపాలని, ఈసందర్భంగా పిల్లలన్నింటినీ అలంకరించి ఉల్లాసాపూరిత వాతావరణంలో పర్వదినంగా జరపాలని ఈ సమావేశం పిలుపిచ్చింది.

దాన్తు కొలను ఈ నెల 7 వ తేదీ ఉత్సవానికి తమ తమ దాన్తులను అలంకరించి, అంతా ప్రతిష్ఠానలు చేసి అన్ని, పార్టీ కుటుంబాలు యావత్తు ఈమహోత్సవంలో పిల్లలు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సమావేశం పిలుపిచ్చింది.

కార్యక్రమం

7 వతేదీ సాయంత్రం 6 గంటలకు గవర్నరుపేట కార్యాలయంనుండి ఊరేగింపు బయలుదేరుతుంది. దప్పుల వాయద్యాలు, బ్యాండ్, సాముగరిడీలు, పిల్లల వేషాలు మున్నగు పైన్తాక రూపంతో ఈ ప్రదర్శన సాగుతుంది.

మార్క్స్, లెనిన్ చిత్రాలు, ప్రముఖుల చిత్రాలతో నుత్తి కొడవలి, పాదాక్షరాలతో నంతెళ్ళ విప్పేరం. నాకీ పాస్టు శక్తుల పిల్లలవన, బయట దేశాలకు సోవియట్ వేషాలు, జాతీయ విముక్తి ఉద్యమాలకు సోవలిస్టు మహావేషం అందించే వేషాలు మున్నగు వివిధ అంశాలను ప్రతిబింబించే బండ్లు పైకం ఈ ఊరేగింపులో ఉండాలని ఈ సమావేశం అభిప్రాయపడింది

ఈ కార్యక్రమాన్ని ఆద్యంతమూ శిక్షణ నొందించుటకు వివిధ వర్గాలకు చెందిన వివిధ బిరుదావళి రాష్ట్రతలు ఇవ్వబడ్డాయి

ఇదే సందర్భంలో విశాలాంధ్ర మహోత్సవ కృషిని పైకం సమీకించి. నెలాలలోగా తీసుకొన్న కోటాను పూర్తి చేయడానికి ఈ సమావేశం కార్యక్రమం తీసుకొన్నది.

అలాగే నవంబరు ఒకటినుండి జరిగే సాహిత్య దారోత్సవాన్ని జయప్రదం చేయడానికి పైకం ఈ సమావేశం కార్యక్రమం రూపొందించింది.

చీరాలలో అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవం

చీరాల, అక్టోబరు 26

అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవాలను నవంబరు 7 న ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. కనీస వర్కర్స్ యూనియన్ చీరాల బ్రాంచి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం ఈ నెల 19వ బ్రాంచి యూనియన్ ఆఫీసులో శ్రీ కన్నెల రెడ్డి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో ప్రస్తుత కార్మిక రాష్ట్రమైన భారతదేశ పురోభివృద్ధికి కీలకమైన మిత్రదేశంగా వర్ధిల్లుతున్న సోవియట్ విప్లవ 50 వార్షికోత్సవాన్ని నవంబరు 7 న ఆంధ్రాలో ఈ సందర్భంగా అంతర్జాతీయ దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించింది. ఈ సమావేశం తీర్మానం చేసింది.

ఊరటుకూరులో ఆటలపోటీలు

ఊటుకూరు, అక్టోబరు 26

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా ఊటుకూరు గ్రామంలో సోవియట్ విప్లవ 50 వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ యువజన సంఘం ఆధ్వర్యాన నవంబరు 6 & 7 తేదీలలో ఆటలపోటీలు, నాటకాలపోటీలు నిర్వహించబడుతాయి. ఈ పోటీలో తాలూకా దాని క్రీడాకారులు, కళాకారులు మాత్రమే పాల్గొనాలి.

పోటీలో పాల్గొనదలచినవారు ఈ నెల 29 లోపల కార్యదర్శి గ్రామ యువజన సంఘం, ఊటుకూరు చిరునామాకు పేరులు నమోదు చేసుకోగలరని కృష్ణాజిల్లా అన్న అధ్యక్షులు తెలియజేశారు.

సాలూరుబస్ స్టాండ్ ప్రమాణీకుల అవస్థ

సాలూరు అక్టోబరు 23

శ్రీకాకుళం జిల్లా సాలూరు నుండి అధ్యక్షుడు నీలకంఠం ఇలా వ్రాస్తున్నారు:

శ్రీకాకుళంజిల్లా సాలూరు బస్ స్టాండు నుండి ఇతర రాష్ట్రాలకు ప్రయాణీకుల రద్దీగా ఉన్నదని, ప్రతిరోజూ సుమారు 50 అదనపు ట్రిప్పులు కావలసి వుంటుంది.

ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ప్రయాణీకులు కొంత మందుకు యాత్రకు అగిచెప్పవలసి ఉంటుంది. సమాచారంలో స్త్రీలకు పదుగురికి కొరతవలన అసౌకర్యమూ ఉంటుంది. ఉన్న ఒక్క పదుగురికి కూడ కేరళకు అవసరాలవల్లకు వెళ్ళలేని దుస్థితిలో ఉన్నది. ప్రయాణీకుల ప్రాంతపోరు కుటుంబపరమైనవి మన్నాడు ఈ ఇబ్బందులు, తెలుగువారు, కోరుకుని సమాధానంలోనూ ఇలా ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కలిగించాలని కోరుకున్నాను.

రేడియో

ఆదివారం అక్టోబరు 29
శక 1889 * కార్తీక 7

విజయవాడ

357.1 (840 కిలోసైకిళ్లు)

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం. ప్రసారవిశేషాలు: 6.10 భక్తి రంజని: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 వాద్య గోష్ఠి: 7.00 తె. వా: 7.15 సంగీత శకలం - నీవి యారకుడు: 7.30 ఆకాశ వాణి: 7.45 హిందీ పాఠము: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 పొమ్మరిల్లు: 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

3.00 హైదరాబాద్ వలె. 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 అంగుళీ ప్రదానం. తోలుబొమ్మలాట: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందము: 6.25 ప్రకటింపబడును: 6.30 వంట చిట్కాలు: 7.00 తె. వా: 7.15 పెళుగుబాట: 7.30 నరపవినోదిని. సమస్యా పూరణం: 7.45 మన సంస్కృతి ప్రవచనం. ప్రసంగం: 7.50 చిత్ర తరంగిణి: 8.15 మధులిన్ - హిందీలో కార్యక్రమము: 8.30 ఎమ్. ఎల్. వసంతకుమారి: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లము: 9.45 అల్లం కోదేశ్వరరావు. గోటువాద్యం: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం. సుంగళ స్తవన - కార్యక్రమ వివరణ: 6.10 భక్తి రంజని: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 వాద్య గోష్ఠి: 7.00 తె. వా: 7.15 సంగీత శకలం: 7.35 ఆకాశవాణి: 7.45 సుగం సంగీత్: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ఎస్. గోపాలకృష్ణం: గాత్రం: 9.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - లలిత సంగీతం: 2.10 బాలవినోదం: 3.00 ప్రేమ ఎఱుకలు - నాటిక: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 విజయవాడవలె: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా - ఇర్దూ: 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యవసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 పెళుగుబాట: 7.30 సమస్యా పూరణం: 7.45 ప్రవచనం: 7.55 విరామ సంగీతం: 8.00 ఆంగ్లం: 8.10 విరామ సంగీతం. 8.15 ఈ మానవుని పాట: 8.30 చిత్రసీమ: 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 ఆంగ్లము: 9.45 వి. వలె: 10.00 అం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసైకిళ్లు)

పొ॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

పొ॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసైకిళ్లు)

పొ॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 2.00 చిత్రపట సీమ: 2.10 తె. వా: 2.20 సుగం సంగీత్: 2.30 బక్స్టోంకెలియే: 3.00 సమాప్తి.

రాత్రి. 8.00 వర్గం - కథల కార్యక్రమం (హిందీ): 9.00 వయోలిన్: 9.15 తె. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

411.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.27 వందేమాతరం. సుంగళ గానము: 6.30 నేటి కార్యక్రమ వివరణ: 6.40 అం. వా: 6.45 విరామ సంగీతం: 7.00 తె. వా: 7.15 అంబలి గీతం: 7.30 చిత్రగానం: 8.00 అం. వా 8.15 లలిత గీతం - గాత్రం: 8.45 అటవిమృగ: 9.00 కథారంగం: 10.00 హిం. వా: 10.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ శెలవుదినగీత: 1.00 ఆంగ్లము: 1.30 అం. వా. 1.40 హిం. వా 1.50 తె. వా: 2.00 లలిత భారత నాట్య కార్యక్రమం (తెలుగు): 3.00 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

[పొ॥ 5.30 నుండి 6.05 వరకు]

60.96 మీటర్లపై గూడా)

సాయంత్రము 5.30 ఆంగ్లం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ శెలవుదినగీత్ 7.00 తె. వా: 7.15 మిర్చికి: 7.30 గీత మాలిక: 8.00 ఆంగ్లం: 8.15 ఏ వైద్యనాథన్ - గాత్రం: 1.30 ఇతర ప్రాంత సంగీతం: 9.00 అం. వా. 9.15 ఢిల్లీ నుండి రిలే. 9.30 ఆంగ్లం: 10.00 పాశ్చాత్య సంగీతం: 10.30 అం. వా: 10.35 వాతావరణసూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

కూలిదండుకు సర్వత్రా చురుకుగా సన్నాహాలు

గుంటూరుజిల్లానుండి 360 మంది సమోదు;

కాకినాడ తాలూకా కూలిదండు ప్రచార యాత్రాదళం పర్యటన

విజయవాడ, అక్టోబర్ 28

డిసెంబరు మాసంలో హైదరాబాదులో జరిగే కూలిదండు ప్రదర్శనకు సర్వత్రా సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

ప్రదర్శనలో గుంటూరుజిల్లానుండి 360 మంది పాల్గొనడానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తున్నారు

తూర్పుగోదావరిజిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ ఈడా దేవదానం నాయకత్వాన ఒక దళం యేర్పడి కాకినాడతాలూకా గ్రామాలలో కూలిదండు ప్రచారయాత్రసాగిస్తున్నది.

డిసెంబరు మాసంలో జరుగనున్నదని హైద్రాబాదులో జరిగే కూలిదండు ప్రదర్శనలో పాల్గొనడానికి గుంటూరు జిల్లాలో 360 మంది సంసిద్ధంగావున్నారని గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బొడ్డు కృపానందం తెలియచేస్తున్నారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశంలో గుంటూరుజిల్లా తీసుకొన్న కోటా 150 మాత్రమే.

ఇప్పటికి గుంటూరు జిల్లాలో జరిగిన శాఖా సమావేశాలు, వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాల నుండి అందిన సమాచారాన్ని బట్టి కూలిదండులో పాల్గొనేవారి సంఖ్య 360 కు పెరిగింది.

గుంటూరు తాలూకా 125, గుంటూరు పట్టణం 50. తెనాలి తాలూకా 50, రేపల్లె తాలూకా 25, బాపట్ల తాలూకా 15, ఒంగోలు తాలూకా 25, నర్సరావుపేట తాలూకా 25, నరసరావుపేట తాలూకా 10, ఎల్లూరు తాలూకా 15, వినుకొండ తాలూకా 10 మంది కూలిదండులో పాల్గొనడానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం నర్సరావుపేట తాలూకా కార్యవర్గం ఉత్సాహంగా జేర్పరిచింది. కూలిదండు కూపన్‌లను పంపిణీ చేసి అమ్మి కూలిదండు ప్రదర్శనకు ఆర్థిక సహాయం చేయాలని శ్రీ కృష్ణానందం విజ్ఞప్తి చేశారు.

పొట్లూరులో వ్యవసాయ కార్మికుల సమావేశం

గుంటూరుజిల్లా పొట్లూరు గ్రామంలో ఈనెల 21వ తేదీన శ్రీ నండూరి చంద్రయ్య అధ్యక్షతన వ్యవసాయ కార్మికుల, బంజరు సాగుదార్ల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బొడ్డు కృపానందం హాజరై వ్యవసాయ కార్మికుల ఆర్థిక పరిస్థితులను, బంజరు సాగుదార్ల సమస్యలను గురించి వివరించారు

కూలిదండు మహాజర్లపై సంతకాలు సేకరించి, కూలిదండు ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని అమున ఉద్బోధించారు.

సమావేశానికి హాజరైన సభ్యులు బంజరు సమస్యలను గురించి చర్చించి కూలిదండు ప్రదర్శనను జయప్రదం చేయడానికి కార్యక్రమాన్ని తీసుకున్నారు.

ఈదగాలిలో

నెల్లూరుజిల్లా నెలూరు తాలూకా ఈదగాలి గ్రామ వ్యవసాయ కార్మికుల సమావేశం ఇటీవల శ్రీ పాశెపు చిన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి 150 మంది హాజరయ్యారు.

నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యవర్గ సభ్యుడు శ్రీ కలూరు చంద్రయ్య ఈ సమావేశంలో పాల్గొని పాలేళ్ళ జీతాలు, కూలిరేట్లపై రాష్ట్ర సంఘం తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

కూలిదండు ప్రదర్శనలో పాల్గొనడానికి ఒకరిని పంపాలని సమావేశం నిర్ణయించింది.

ఇండ్ల స్థలాలకై వ్యవసాయ కార్మికులనే దరఖాస్తులు రాయించి జిల్లా కలెక్టరుకు జిల్లా సాంఘిక, సంక్షేమశాఖ అధికారి శ్రీ చంద్రయ్య ద్వారా పంపించాడు.

పలుమారి వారిపాళెంలో

నెల్లూరు తాలూకా పలుమారివారిపాళెం గ్రామ వ్యవసాయ కార్మికుల ఇటీవల శ్రీ దల్లా పిచ్చయ్య అధ్యక్షతన సమావేశమయ్యాడు.

ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గం సభ్యులు శ్రీ కలూరు చంద్రయ్య హాజరై వ్యవసాయ కార్మిక సంఘం ప్రాముఖ్యతను వివరించారు.

అనాధీన భూములకు పట్టాలకై వ్యవసాయ కార్మికసంఘం కృషి చేస్తుంటే ఈ గ్రామ కరణం శ్రీ కంఠం సుబ్బారాయుడు అడ్డుకాలు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు.

కాకినాడ తాలూకాలో కూలిదండు ప్రచార యాత్రదళ పర్యటన

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకాలోని 10 గ్రామాలలో కూలిదండు ప్రచారయాత్ర దళం పర్యటించింది ఈ దళానికి ఎక్కడ గ్రామంలోనూ ప్రజాదరణ లభించింది.

ఈ ప్రచారదళానికి తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ దేవదానం నాయకత్వం వహిస్తున్నారు.

కాకినాడ పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ రామయ్యలం సత్యనారాయణ, కాకినాడ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు డా. హాస్పిన్, పట్టణ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ కొప్పర్తి వీరభద్రం దళంగా యేర్పడి ప్రచారం సాగిస్తున్నారు.

"రేగ. గంగనాపల్లి, రామేశ్వరం, అచ్యుతాపురం, గురజానపల్లి, కొల్లంగి, గొర్రెపూడి, గొంప్యాల, తిమ్మాపురం మొదలైన గ్రామాలలో కూలిదండు ప్రచారం జరిగింది.

రామేశ్వరం గంగనాపల్లి, అచ్యుతాపురం గురజానపల్లి కొల్లంగి, గొర్రెపూడి, తిమ్మాపురం గ్రామాలలో జరిగిన సమావేశాలలో వ్యవసాయ కార్మికులు పదుల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశాలలో వ్యవసాయ కూలీ మహిళలు కూడ పాల్గొన్నారు.

వ్యవసాయకూలీల సమస్యలను గురించి నాయకులు పై సమావేశాలలో ప్రసంగించిన సందర్భంలో అయా గ్రామాలలోని సమస్యలను వ్యవసాయ కూలీల దళం దృష్టికి తెచ్చారు.

గొర్రెపూడిలో చాలకాలంనుండి కాయ చేసుకుంటున్న 30 ఎకరములకు, కొల్లంగిలో పీట్టులేకుండ కో-ఆపరేటివ్ సొసైటీ తరపున 200 ఎకరములకు పట్టాలివ్వాలని, కాకినాడ కోటిపల్లి కాలేజ్ గట్టుకు ఆనుకొని ఉన్న 88 ఎకరములు ఇండ్లకు భూమిని గంగనూపల్లి వ్యవసాయ కార్మికులకు పంపిణీచేసి పట్టాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ అందుకు తగు కార్యక్రమాన్ని తీసుకొని కృషిచేయుటకు నిర్ణయం తీసుకొన్నారు.

హైదరాబాదులో జరిగే కూలిదండు ప్రదర్శనలో పాల్గొనడానికి రామేశ్వరం నుండి ఇద్దరిని, గంగనాపల్లి, కొల్లంగి, గురజానపల్లి, తిమ్మాపురం, గొంప్యాలనుండి ఒక్కొక్కరిని పంపడానికి పై సమావేశాలు నిర్ణయం తీసుకున్నారు.

వివిధ గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘాలు ఏర్పాటుచేసి ఉద్యమాన్ని బలపరిచారు. వివిధ ఫ్యాక్టరీలలో సమావేశాలు జరపాలని వ్యవసాయ కార్మికులు దళాన్ని కోరారు. ఈ కార్యక్రమాన్ని నవంబరు మొదటి వారంలో చేపట్టాలని నిర్ణయించుకున్నారు.

కాకినాడ తాలూకాలో వ్యవసాయ కార్మికుల ఉద్యమాన్ని సంఘటిత పర్చడానికి కూలిదండు ప్రచారంద్వారా మంచిఅవకాశం ఏర్పడింది

తాలూకాలోని 15 గ్రామాలలో కూలిదండు సమావేశాలు సంతకాల కార్యక్రమం సాగుతున్నది.

కాకినాడ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం సర్వసభ ఈనెల 10 వ తేదీన కాకినాడలోని జగన్నాథపురం లేదంపల్లిలో డా. హాస్పిన్ అధ్యక్షతన జరిగింది

గొర్రెపూడి, గురజానపల్లి, కొల్లంగి, సర్వవరం తదితర గ్రామాలనుండి దాదాపు 200 మంది ప్రతినిధులు పాల్గొని మహాసభను జయప్రదం చేశారు.

గ్రామాలలో వ్యవసాయ కార్మికుల పరిస్థితులు, బంజర్ల సమస్య, కూలి రేట్లు పెంపుదల తదితర సమస్యలను గురించి హాస్పిన్ వివరించారు.

తాలూకా సంఘం అధ్యక్షులుగా డా॥ హాస్పిన్‌ను, కార్యదర్శిగా శ్రీ దేవాస్వామిని ప్రతినిధులు ఎన్నుకున్నారు. 21 మందితో కార్యవర్గాన్ని కూడ ఎన్నుకున్నారు.

పురుషులకు 8 కుండములు, స్త్రీలకు 10 శేష్ల చొప్పున కూలీ ఇవ్వాలని, తాలూకాలోని వివిధ గ్రామాలలో చౌక డిపోలు తెరవాలని, బంజరు భూములకు పేద వ్యవసాయ కూలీలకు పట్టాలివ్వాలని కాకినాడ మున్సిపాలిటీకి చెందిన పోరంబోకులో కట్టుకున్న ఇండ్లకు పట్టాలివ్వాలని, జాబితాలో ఉన్న స్థితిదారులకు ప్రభుత్వం అప్పులు మంజూరు చేయాలని మహాసభ తీర్మానించింది.

కాంగ్రెసువారి కుయుక్తులు

కాకినాడ తాలూకాలో బంజరుతనమవుతున్న వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని చూసి కాంగ్రెసు వర్గాలలో కలవరం జనించి దేరింది. వ్యవసాయకూలీ ఉద్యమాన్ని దెబ్బతీసు కాంగ్రెసువాడు కరవత్రాలు కూడ పూనిరనియు ప్రచారంద్వారా మంచిఅవకాశం ఏర్పడింది

తాలూకాలోని 15 గ్రామాలలో కూలిదండు సమావేశాలు సంతకాల కార్యక్రమం సాగుతున్నది.

కాకినాడ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం సర్వసభ ఈనెల 10 వ తేదీన కాకినాడలోని జగన్నాథపురం లేదంపల్లిలో డా. హాస్పిన్ అధ్యక్షతన జరిగింది

గొర్రెపూడి, గురజానపల్లి, కొల్లంగి, సర్వవరం తదితర గ్రామాలనుండి దాదాపు 200 మంది ప్రతినిధులు పాల్గొని మహాసభను జయప్రదం చేశారు.

గ్రామాలలో వ్యవసాయ కార్మికుల పరిస్థితులు, బంజర్ల సమస్య, కూలి రేట్లు పెంపుదల తదితర సమస్యలను గురించి హాస్పిన్ వివరించారు.

తాలూకా సంఘం అధ్యక్షులుగా డా॥ హాస్పిన్‌ను, కార్యదర్శిగా శ్రీ దేవాస్వామిని ప్రతినిధులు ఎన్నుకున్నారు. 21 మందితో కార్యవర్గాన్ని కూడ ఎన్నుకున్నారు.

పురుషులకు 8 కుండములు, స్త్రీలకు 10 శేష్ల చొప్పున కూలీ ఇవ్వాలని, తాలూకాలోని వివిధ గ్రామాలలో చౌక డిపోలు తెరవాలని, బంజరు భూములకు పేద వ్యవసాయ కూలీలకు పట్టాలివ్వాలని కాకినాడ మున్సిపాలిటీకి చెందిన పోరంబోకులో కట్టుకున్న ఇండ్లకు పట్టాలివ్వాలని, జాబితాలో ఉన్న స్థితిదారులకు ప్రభుత్వం అప్పులు మంజూరు చేయాలని మహాసభ తీర్మానించింది.

బంజర్ల రక్షణకు తీవ్ర పోరాటం

నూజివీడు తాలూకా బంజరు సాగుదార్ల మహాసభ పిలుపు

[విశాలాంధ్ర విలేకరి]

నూజివీడు, అక్టోబరు 26

బంజరు సాగుదార్లు తమస్వాధీనంలోని భూములను కాపాడుకొనడానికి అవసరమైన అన్ని పోరాటాలకు సిద్ధపడవలసిందిగా బంజరు సాగుదార్లకు కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా బంజరు సాగుదార్ల చతుర్థ మహాసభ పిలుపిచ్చింది.

ఈ మహాసభ ఈ నెల 21 వ తేదీన కృష్ణాజిల్లా కమ్యూనిస్టు పనితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు అధ్యక్షతన జరిగింది.

ఈ మహాసభను ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీగుజ్జుల యల్లా సుందరెడ్డి ప్రారంభిస్తూ బంజరుభూములకు పట్టాలివ్వాలని, గత 20 యేండ్లుగా సాగించిన ఆందోళన నేటికి నిష్ఫలం. పట్టాలివ్వడానికి ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు.

అయితే ప్రాణెక్టు ప్రాంతంలోని బంజరు భూములకు మాత్రం పట్టాలివ్వకుండా మినహాయించింది. ఈ విధానాన్ని మార్చుకుటకు పోరాటం సాగిచాలి. బంజరు సాగుదార్లకు వ్యవసాయ అభివృద్ధి సౌకర్యం కల్పించేందుకు బడ్జెట్ పద్దులను నిర్మించాలని ఆయన ఉద్బోధించారు.

డిసెంబరు మాసంలో హైదరాబాదులో జరుగనున్న సభ మొదట జరుగనున్న కూలిదండు ప్రదర్శన ప్రాముఖ్యతను వివరిస్తూ, 2 కోట్ల మందిగా ఉన్న వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించ చేయడం తగదని ఈ ప్రదర్శన ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించాలని ఆయన తెలిపారు.

కూలిదండు మహాజర్లపై సంతకాలు సేకరించి, ప్రదర్శనకు వందలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మన ప్రాంతంలో బంజరు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తలారి జగన్నాథరావు బంజరుసాగుదార్ల మహాసభ ప్రాముఖ్యతను వివరించారు.

సభాధ్యక్షులు శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ, అడవి భూములందున్నవి వందలాది ఎకరాలను భూస్వాములకు కట్టబెడుతున్న ఈ ప్రభుత్వం పేదలు సాగుచేస్తున్న బంజరు యివ్వకుండా అడవులలో కలపవడానికి చేస్తున్న ప్రయత్నాలను బహుముఖంగా పోరాటాలు జరిపి ఎదుర్కొనాలని. సాగులోయలైన బంజర్లను అక్రమించుకొనడానికి పేదలు వెంటనే పూనుకోవాలని ఆయన ఉద్బోధించారు.

జిలా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ బొడ్డు దేవసుందరరావు ప్రసంగిస్తూ, బంజరు అక్రమణకు వ్యవసాయ కార్మికులు ముందుకు వస్తే ఈ సంఘం తోడ్పడుతుందని అన్నారు.

నూజివీడు తాలూకాలోని పేద రైతులు, వ్యవసాయ కూలీలు 15, 20 యేండ్ల నుండి 15 నేల ఎకరాలను సాగుచేస్తున్నారు. వీరికి పట్టా లివ్వాలని అనేక సందర్భాలలో ఆందోళన సాగిస్తున్నా ప్రభుత్వం మంచి పాయిదా దూసి ఇస్తూనే చేస్తున్నది.

అలానే ఇప్పుడునూడా గతంలో యిచ్చిన హామీలను నెరవేర్చి పట్టాలివ్వాలని ఆక్రమణలోని బంజర్లను తిరిగి అప్పగించాలని కలవడానికి ప్రయత్నిస్తున్నది. శోభనాపురం సాగుదార్ల ఆక్రమణలోని పేదలకన్న ఎదురు ప్రభుత్వం చేరం చేసింది. 1961 లో నిర్మించిన నియమాలను నరేగా యిచ్చి రాళ్ళపాడు కాలువ కట్టేయించి, తద్వారా ప్రాణెక్టుగ్రామ యిచ్చిన రేవిమ్యూ బంజర్లను కాపాడుకొనడానికి పేదలు పట్టుదలనే పూనుకోవాలని ఆ భూములను అమ్ముకోవడానికి ప్రభుత్వం సన్నగడ పన్నుతున్న ఉపాయాలు తెలుస్తున్నవి. అందుచే ప్రభుత్వం తగిన విధానానికి వ్యతిరేకమైన విధానాలకు వట్టా లివ్వాలని మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సాగుదార్లు తమ స్వాధీనంలోని భూములను కాపాడుకొనడానికి ఎటువంటి పోరాటానికైనా సిద్ధం కావాలని మహాసభ హెచ్చరిక చేసింది.

నూజివీడు తాలూకాలో ఈ యేడాది అనావృష్టివలన ఏర్పడిన క్షామపరిస్థితిని గుర్తించి నూజివీడు తాలూకాను తక్షణ మే కరువు ప్రాంతంగా ప్రకటించి వెంటనే కరువు నివారణ చర్యలు తీసుకోవలసిందిగా ఈ మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

దక్షిణ నియోజకవర్గ జాతీయవిముక్తి పోరాటానికి సంఘీభావం తెలుపుతూ మరో తీర్మానం చేశారు.

బంజరు సాగుదార్ల సంఘానికి అధ్యక్షులుగా శ్రీ తలారి జగన్నాథరావు. కార్యదర్శిగా శ్రీ బొడ్డు దేవసుందరరావు ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు చుట్టుగుంట సిద్ధారెడ్డి, పాలూరి రామయ్య, సహాయకార్యదర్శులుగా శ్రీయుతులు సుగుణం పర్వతేశ్వరరావు, బుడేటి కృష్ణమూర్తి యెన్నికయ్యారు. 38 మంది సభ్యులతో మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొంది.

బుడికొండ ఎంపి సర్పంచు తో - ఆస్తి తీసుకొనడానికి కార్యవర్గానికి మహాసభ అధికారమిచ్చింది.

సవరణ

12.10.1967 నాడు శనివారం విశాలాంధ్ర దినపత్రికలో 5 వ పేజీలో పేరుపల్లి తండాలపై కాంగ్రెస్ గూండాల దాడిన శీర్షికలో, అసు వారికి దురదృష్టవశాత్తు శ్రీయుత దాసి రామారావు పేరు పొరపాటున ప్రాయబడినది. పేరుపల్లి రాజకీయ కార్యకర్తలు బంగారిశ వారికి శ్రీయుత దాసి రామారావు ఒకరు. కనుక తప్పు సరిచేసి చదివిస్తున్నామని తెలియపరుస్తున్నాం. పాఠకులు గమనించగలరు.

మోరిగ్రామసర్పంచ్ దౌర్జన్యం

బాలింతరాలిపై చేయిచేసుకున్న ఉదంతం

మోరి, అక్టోబరు 26

తూర్పు గోదావరిజిలా రావులపాలెం తాలూకా మోరి గ్రామం సర్పంచ్ శ్రీ ముప్పర్తి సత్యనారాయణమూర్తి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారితో కలసివెళ్ళి గ్రామంలో కిరాణాషాపు పెట్టుకొన్న తమ్మిన సూర్యనారాయణరావును పన్ను కట్టమని అడిగాడు ఆయన తా నిదివరకే బిల్లు కట్టడమే కాక పన్ను కటానని ఇంతవరకూ రశీదు ఇవ్వలేదని చెప్పగా తమకు పన్ను జరాలేదు గాబట్టి మరలా కట్టమని ఒత్తిడిచేసి చివరకు శ్రీ సూర్యనారాయణను సర్పంచ్ కొట్టాడు. అక్కడ వచ్చిన అతని భార్యను బాలింతరాలని కూడా కొట్టాడు. ఈ దౌర్జన్యాన్ని ప్రజలు గర్హిస్తున్నారు.

వసూలైన పంచాయతీ పన్నులు జమకు రాకపోతే సర్పంచ్ తగిన దస్త్రాన్ని చేయించవలిగాని ఇలా దౌర్జన్యం జరపటాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు (వి. వి.)

చుండూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ అక్రమ చర్యలు

చుండూరు, అక్టోబరు 26

నల్లగొండజిల్లా చుండూరు గ్రామ సబ్ ఇన్‌స్పెక్టర్ అక్రమ దర్యాప్తు ఖండిస్తూ వీటిపై వెంటనే దర్యాప్తు జరిపి దర్యాప్తు గావించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. నారాయణరావు నేతృత్వన ప్రకటన చేశారు.

నల్లగొండజిల్లా చుండూరు గ్రామంలో ప్రతి శుక్రవారం సంత జరుగుతుంది. ఇటీ సంతలో చుట్టుపట్ల గ్రామాల ప్రజలు వాళ్ళ ఇంటి అవసరాలకోసం ఏదైన ఒక సరుకు పట్టుకొచ్చి విక్రయించి వాళ్లకుకు అవసరమున్న వస్తువులు కొనుగోలు చేసుకొని పోతుంటారు. అదే విధంగా ఈ నెల 13 శుక్రవారంనాడు చుట్టుపట్ల గ్రామాల రైతులు నియ్యం తీసుకొని వెళ్ళుతున్నారు. శ్రీయుతులు లక్కిలేని గూడెం యాదమల్లయ్య, సాయిపాపయ్య, గుండేపల్లి కమ్మరి మల్లయ్యలగైరా మొత్తం 12 మంది రైతులు నగర నియ్యం చుండూరు పోలీసు ఇన్‌స్పెక్టర్ అడ్డు చేసి "మీ వద్ద లైసెన్సులేదు" అని 12 మంది రైతులను పోలీసు కస్టడీలో వుంచారు. అదేరాత్రి కొంతమంది గ్రామస్థులు పోయి "యిది చాలా అన్యాయం యిట్లా చేయటం మంచిదికాదు. వదిలి పెట్టండి" అని అడిగితే ఎవరి మాట వినకుండా తనయోక్క కస్టడీలోనే వుంచుకొన్నారు. ఈ నెల 14 న స్థానిక కాంగ్రెసు కార్యకర్తయైన ఏ. గోవర్ధన్‌రెడ్డి ఉ.9 గంటలకుచుండూరుకాగా, రైతులు ఈ విషయం మీద పెట్టుకొనగా వారు సబ్ ఇన్‌స్పెక్టర్ తో మంతనాలాడి బయటికి వచ్చి మీరు అంతా కలసి, శి వందల రూపాయలు యివ్వండి. మి మ్ము లను వదలి పెడతారు. అని అడిగారట. నల్లగొండకు వెళ్లిపోయినారు రైతులు "మా వద్ద ఒక నయాపైసకూడ లేదు. మేము ప్రతికలమై దాలా కష్టంగా వున్నా"దని ఎవరితో చెప్పుకొన్నా లాభంలేక. ఆ నియ్యం వదలి పెట్టి వారి వారి గ్రామాలకు చేరుకొన్నారు. ఈ నెల 16 వ తారీఖున రైతుల వద్ద తీసుకున్న నియ్యం ఈ సబ్‌ఇన్‌స్పెక్టరు మంచుకొండ శివలింగయ్యకోటి విక్రయించుకొని మొత్తం రు. 100 లు వస్తే తన స్వంత అవసరాలకింద వినియోగించుకొన్నారు.

ఈ విధంగా సబ్‌ఇన్‌స్పెక్టరు అక్రమ దర్యాప్తులు అంతులేనిదా వుంది. వీటిని వెంటనే అరికట్టాలని కోరుతున్నాము.

చింతపల్లి బంజరు రైతులపై కాంగ్రెసువారి అమానుష చర్యలు

కమ్యూనిస్టు కార్యకర్తలపై దొంగకేసులు బనాయింపు. అరెస్టులు; సోవాలు

చింతపల్లి, అక్టోబరు 24

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా చింతపల్లి గ్రామంలో తమ స్వంత పొలంలో సజ్జకంకిని ఏరుకొన్న రైతులపైనా వారికి సహకారమిచ్చారనే సాకుతో 12 మంది స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలపైనా కాంగ్రెసు భూస్వాములు పోలీసుల మద్దతుతో అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారు.

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా చింతపల్లి గ్రామంలో భూమి లేని పేద రైతులు, వ్యవసాయ కార్మికులు శ్రీయుతులు వనమాల కందయ్య, వనమాల కిష్టయ్య మున్నగు పదకొండు కుటుంబాలు 10 యకరాల బంజరాయి భూమిని సాగు చేసుకుంటూ వస్తూంటే దళారీలు పెద్దలు అడ్డుకొన్నారు. కాంగ్రెస్ నాయకుడు పల్లారెడ్డి గతఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బహిరంగంగా పనిచేసిన ఏ. వి. రామ్మూర్తిరావుకి ఆ భూమిని కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తూ దరఖాస్తు పెట్టింది. ఆ భూమిని బహిరంగపరిచే సాగు వాయిందాకి ప్రయత్నించగా, రైతులు అడుగు సాగనివ్వలేదు.

సాగుదార్లు ఆ పొలంలో సజ్జపంట వేసుకోగా ఆ పైరును దక్కనీయకుండా కాజేయాలని పల్లారెడ్డి కుట్ర పన్నాడు. ఈ కుట్రను కనిపెట్టిన రైతాంగం తమ పంటచేలో సజ్జ కంకి తాము ఏరుకొన్నారు.

తమ ఆటను సాగనివ్వని కసితో ఈ కాంగ్రెస్ పెత్తందారు డి. యస్. పి. శేషారాం రెడ్డి తదితర పోలీసు అధికారులతో మంతనాలాడి 12 మంది రైతులపైనా, వారికి ప్రోత్సహించారనే సాకుతో స్థానిక కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలపైనా దొంగ కేసులు బనాయించి అరెస్టులు చేయించుతున్నారు.

శ్రీయుతులు వనమాల కిష్టయ్య, పొట్లు జంగయ్య, ఎర్రా రాములు, వాకిటి రాములు, వాకిటి లక్ష్మయ్య, సుదాము, వనమాల పుల్లయ్య, పులక రమ్మాలు, వనమాల కాంతయ్య, కిలం పద్దయ్య, తెల్లచిన జాంగీరు మున్నగు 50 మంది వ్యవసాయ కార్మికులు దోపిడీ చేశారని కిష్ణమ్మ 435 సెక్షన్ క్రింద అక్రమకేసు బనాయించి అరెస్టులు ప్రారంభించారు.

పోలీసు జులుం

పోలీసులు పై సమాచారించిన రైతుల ఇండ్లలో తొరబడి వారి ఇతర భూములో పనుచున్న నక్కలంకి స్వాధీనం చేసుకున్నారు.

పైరైతులు గత నెలలో నల్లగొండ జిల్లా కలెక్టరు దేవరకొండ వచ్చిన సందర్భంలో తమక

భారత, పాక్ సర్వ సేనాధుల చర్చల ముగింపు

జనరల్ కుమారమంగళం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ అక్టోబర్-26

పాకిస్తాన్ సర్వసేనానితో చర్చలు జరిపిన అనంతరం భారత సర్వసేనాని శ్రీ పి. పి. కుమారమంగళం నేడిక్కడకు తిరిగివచ్చారు. ఈసందర్భంగా ఉభయదేశాల రాజధానులలో ఒకేసారి సంయుక్త ప్రకటనలను విడుదల చేశారు.

గత సెప్టెంబరు నూనంలో న్యూఢిల్లీలో జరిగిన సమావేశంనుండి ఉభయ దేశాల సర్వసేనానుల పరిస్థితిని సమీక్షించారని యీ సంయుక్త ప్రకటనలో తెలియచేశారు.

ఉభయ దేశాల సరిహద్దులలో శాంతియుత పరిస్థితులు నెలకొల్పడానికి తగు చర్యలు తీసుకోవాలని యీ సమావేశంలో నిశ్చయించిన విషయం పాఠకులకు విదితమే.

అవసరమైనప్పుడుఉభయదేశాలకు సంబంధించిన విషయాలపై చర్చలు జరిపేందుకు ఉభయ దేశాల సర్వసేనానులు అప్పుడప్పుడు సమావేశం జరుగాలన్న ఒప్పందానికి అనుగుణంగా యీ చర్చలు జరిగాయని యీ సంయుక్త ప్రకటనలో తెలియచేయబడింది.

జనరల్ కుమారమంగళానికి. నైతిక శక్తిహారాలడైరెక్టర్ మేజర్ జనరల్‌సర్‌తాక్ సింగ్. సహాయపడ్డారు. పాకిస్తాన్ సర్వసేనాని. జనరల్ ఎ. యం. యహయాఖాన్ ఆహ్వానంమేరకు శ్రీ కుమారమంగళం యీ పర్యటన జరిపారు.

పదుచ్చేరి స్పీకర్ పై అవిశ్వాసతీర్మాను ఓటమి

పదుచ్చేరి, అక్టోబరు 26

పదుచ్చేరి శాసనసభ స్పీకరు శ్రీ షణ్ముగంపై ఆ పదవినుండి తొలగించాలని ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం నేడు వీగిపోయింది.

తీర్మానానికి వ్యతిరేకంగా 18 మంది కాంగ్రెస్ సభ్యులు. అనుకూలంగా 9 మంది ప్రతిపక్ష సభ్యులు ఓటు చేశారు. డిప్యూటీ స్పీకరు శ్రీ ఎ. యస్. పురుషోత్తమన్ అధ్యక్షతవహించారు.

తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించబడిన అనంతరం శ్రీ షణ్ముగం తన స్థానం అధిష్ఠించి సభను నిరవధికంగా వాయిదావేశారు.

'హిందూ' పత్రిక లాక్ఔట్ ప్రకటన

సిబ్బంది సమ్మెకొనసాగింపు

మద్రాసు, అక్టోబరు 26

గత మంగళవారంనుండి సిబ్బంది సమ్మె చేస్తున్న దృష్యా స్థానిక ఇంగ్లీషు దినపత్రిక 'హిందూ' యాజమాన్యం నేటి మధ్యాహ్నం లాకౌట్ ప్రకటించింది.

లేబరు కమిషనర్ నేడు ఏర్పాటుచేసిన సంప్రతింపులు విఫలమయ్యాయి.

26 శాతం బోనసును దిమాండు చేస్తూ సిబ్బంది సమ్మె చేస్తున్నది యాజమాన్యం అందుకు అంగీకరించలేదు

28వ తేదీన మణిపూర్ లో హర్తాళ్

రాష్ట్రపతి పాలనకు నిరసనగా

ఇంఫాల్, అక్టోబరు 26

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించినందుకు నిరసనగా అక్టోబరు 28 న మణిపూర్‌లో హర్తాళ్ నిర్వహించబడుతుందని ఐక్య శాసనసభ పార్టీ నాయకుడు శ్రీ సలామ్ తోంబీ నేడు ప్రకటించారు.

ఆయన నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ యీ విషయం చెప్పారు.

మణిపూర్ అంతాబంద్ చేయాలని మేము అరోధిస్తున్నాం," అని ఆయన అన్నాడు.

మణిపూర్ మంత్రివర్గాన్ని, రాష్ట్ర శాసన సభను నష్టపోయేలు చేసిన కేంద్ర ప్రభుత్వ చర్య "బాల దాడుణమని అభివర్ణిస్తూ తిరిగి ప్రభుత్వాన్ని యేర్పాటు చేసేందుకు అసెంబ్లీలో ఐక్యసంఘటన పార్టీకి మెజారిటీ వున్నదనీ. మధ్యంతర ఎన్నికలలోనష్టపోవాలనైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నామని తెలిపారు.

నాజర్ కు సోవియట్ ప్రధాని సందేశం

పశ్చిమాసియా పరిస్థితిపై

కైరో, అక్టోబరు 26

పశ్చిమాసియా పరిస్థితిపై సోవియట్ ప్రధానమంత్రి అలెక్సీ కొసిగిన్ పంపిన అత్యవసర సందేశం ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్‌కు నేడుఅందజేయబడింది.

కైరోలోని సోవియట్ రాయబారి పెద్ది నిరోగ్రకోవ్ నేడు నాజర్‌ను కలుసుకొని ఆ సందేశాన్ని అందజేశారు.

కైరోలోని భారత్ రాయబారి అప్పా ఎంత్ నేడు రక్షణ డిప్యూటీ విదేశాంగ మంత్రిని కలుసుకొని పశ్చిమాసియా తాజా పరిణామాలపై చర్చించారు.

కమ్యూనిస్టుమంత్రుల రాజీనామాల ఉపసంహరణ

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయం

లక్నో, అక్టోబరు 26

కూలిపోవడానికి సిద్ధంగావున్న ఐక్యసంఘటన ప్రభుత్వం రక్షింపబడిందనీ. ముఖ్యమంత్రి ప్రకటన సంతోషాన్ని తప్పించి వేసిందని కార్యదర్శివర్గం తెలిపింది

ఇలాంటి సంతోషాలను యెదుర్కొనడానికి వీలుగా ప్రభుత్వంలోని అన్ని పార్టీలు సంకుచిత ప్రయోజనాలు వదలివేసి. ఎలాంటి మినహాయింపులు లేకుండా కనీస కార్యక్రమాన్ని అమలుపరచడానికి సిద్ధంగావలసిందిగా పిలుపు నిచ్చింది.

ఆహారధాన్యాలు నిల్వచేయడానికి ధాన్య పేళరణ, గ్రామకవర్గ ప్రయోజనాలు రక్షించడానికి వీలుగా యింతవరకు కాంగ్రెస్ అనుసరించిన యజమానులఅనుకూలకార్మిక విధానాన్ని మార్చడం భూమిలేని పేదలకు, పేద రైతులకు భూమి పంపిణీ చేయడం, మైనారిటీ ప్రజలను రక్షించడం లాంటి సమస్యలను పరిష్కరింపబడని సమస్యలను తీర్చడానికి సత్వరమే చర్యలు తీసుకొనగలరని భావిస్తున్నామని కార్యదర్శివర్గం తెలిపింది.

కనీస కార్యక్రమం అమలుపరచడానికి పార్టీ కృతనిశ్చయంతో సహకరించగలదని తెలిపింది

రమేష్‌సిన్హా, బెనర్జీ ప్రభృతుల హర్షం

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం పరిష్కారం అయినందుకు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ రమేష్‌సిన్హా పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. యమ్. బెనర్జీ హర్షం వెలిబుచ్చారు.

యస్. యస్. పి నాయకుడు శ్రీ యాదవ్ పత్రికలవారితో ప్రసంగిస్తూ భూమిపై మినహాయింపు నూతనాయంగా అంగీకరించడమే కాకుండా, దానిని అమలు పరచడానికి చర్యలు తీసుకోబడ్డాయని అన్నారు.

భూమిపైను పూర్తిగా మినహాయింపడానికి చర్యలుతీసుకోబడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఒకేరోజు 12 అమెరికా విమానాల ధ్వంసం

ఉత్తర వియత్నాం వీరుల ప్రతిభ

టోక్యో, అక్టోబరు 26

పౌరనివాస ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించవచ్చిన 12 అమెరికా యుద్ధవిమానాలను నేడు ఉత్తర వియత్నాం కూల్చివేసింది.

వీరవియత్నాం యోధులు విమాన విధ్వంసక తుపాకులతో వాటిని ధ్వంసం చేశారు

మొత్తం 12 విమానాలలో 10 హానోయ్ పైన. భోజే రాష్ట్రంలో రెంటిని కూల్చారు.

ఈ విషయాన్ని హానోయ్ రేడియో ప్రకటించింది.

హానోయ్. దాని పరిసర ప్రాంతాలపై బాంబులు వేయడానికి అమెరికా విమానాలు వచ్చాయని ప్రకటించింది.

తప్పించుకపోవడానికి ప్రయత్నించిన అమెరికా పైలెట్లను ఎట్టుకున్నారు.

అమెరికా దుష్ప్రచారకాలు

అరబ్ ప్రజల గుర్తింపు

పి. టి. ఐ. విలేకరి కథనం

కైరో అక్టోబర్ 20

ఇజ్రాయిల్‌ను ఉపయోగించి ఐక్య అరబ్ రిపబ్లిక్‌ను దెబ్బతీయాలని అమెరికా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఐక్య అరబ్ రిపబ్లిక్‌లోని ఉన్నత అధికారులు బాగా అర్థం చేసుకొంటున్నారని పి.టి.ఐ. విలేకరి లాజరస్ రాస్తున్నాడు.

ఇజ్రాయిల్‌ను ఉపయోగించి. ఐక్యఅరబ్ రిపబ్లిక్‌ను దెబ్బతీసి. అధ్యక్షుడు నాజర్‌ను అరబ్ ప్రపంచాన్ని గందరగోళ పరచాలని అమెరికా సీనియర్లకు ఆశ్చర్యం తీవ్ర నిరసన తెలియచేస్తున్నారని వ్రాస్తున్నారు.

ఈజిప్టు నూనె శుద్ధి కర్మాగారాలను ఇజ్రాయిల్ ధ్వంసంచేయడం. దానాలో ఇజ్రాయిల్‌ను నిస్సహాయంగా ఖండించడానికి అమెరికా నిరాకరిస్తూ భద్రతా సమితిలో తీర్మానం పెట్టడంవల్ల అరబ్ ప్రపంచంలో అమెరికా వ్యతిరేక వెల్లువ ఉధృతం అవుతున్నదని గూడా యీ విలేకరి వ్రాస్తున్నాడు.

భద్రతా సంఘంలో అమెరికా తీసుకున్న వైఖరిని, పశ్చిమాసియా పరిస్థితానికి వున్న కొద్ది అవకాశాన్ని కూడా నాశనం చేసిందని ఆఫ్రో ఆసియా దౌత్య వర్గాలు తెలియజేస్తున్నాయి. అనేక అవకాశాలు. రాయితీలు. యిచ్చి ఒప్పందం చేసుకోవాలన్న తన ప్రయత్నం ఉపసంహరించుకొని అధ్యక్షుడు నాజర్ ఇకమీదట గట్టిగా నిలబడగలడని తెలుస్తున్నదనీ యిందుకు యిక్కడి వర్గాలు అందోళన చెందుతున్నాయని తన విలేకరి వ్రాస్తున్నాడు.

ఇక్కడ పర్యటిస్తున్న సోవియట్ ఉప ప్రధాని ఇజ్రాయిల్ ఇటీవల చేసిన దాడులకు తీవ్ర నిరసన తెలియచేశారని అయన వారాయి. ఐక్య అరబ్ రిపబ్లిక్ రక్షణ బలగాలను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని ఆయన సలహాయిచ్చినట్లు తెలియవచ్చిందని కూడా రాస్తున్నారు.

సూయజ్ కాలువ ఉత్తర ప్రాంతంలో వున్న సయీద్‌పోర్టును సోవియట్ నౌకా బలగాలు తరలిస్తున్నాయనీ. అది ఇజ్రాయిల్‌పై హెచ్చరికగా యిక్కడి పరిశీలకులు భావిస్తున్నారని యీయన వ్రాస్తున్నాడు.

ఎస్.ఎస్.పి మంత్రుల రాజీనామాలు ఉపసంహరించినట్లే

రామ్‌సేవక్ యాదవ్ ప్రభృతుల ప్రకటన

లక్నో, అక్టోబరు 26

ఎస్. ఎస్. పి. మంత్రులు రాజీనామాలను ఉపసంహరించినట్లు, భావించాలని ఉత్తర ప్రదేశ్ శాసన సభలోని యస్. యస్. పి. పక్షనాయకుడు శ్రీ ఉగసేన్, అఖిల భారత సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామసేవక్ యాదవ్ నేడిక్కడ అన్నారు.

వారుఉభయులు సంయుక్తంగా ఒక ప్రకటనచేస్తూ ఒక కారణంమీద యస్.యస్. పి. మంత్రులు రాజీనామా యివ్వాలనీ. రాజీనామా యివ్వవలసి వచ్చిన కారణాలు ప్రస్తుతం పరిష్కారమైనవి కాబట్టి రాజీనామాలు గూడా లేనట్లేనని అన్నారు.

కుటుంబనియంత్రణ ఆపరేషన్లు

తెక్కలి, కొత్తూరు పంచాయతీ సమితులలో

తెక్కలి, అక్టోబరు 26

ఈనెల 23 నుండి 25 వరకు ఇక్కడ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. సమితి బి. డి. వో. జిల్లా కలెక్టరు, జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణలో ఈకేంద్రం నడుపబడింది. ఈ రోజు నుండి మూడు రోజుల వరకు కొత్తూరు సమితిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయబడునని శ్రీకాకుళం జిల్లా ప్రజాసంబంధాల శాఖ అధికారి తెలియజేశారు. జిలా కలెక్టరు, రెవిన్యూ అధికారులు కొత్తూరు సమితిలో 1000 కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుటకు ప్రయత్నిస్తున్నారు.

తూర్పు కృష్ణా ఎస్. జి. ఓ. సంఘ ఎన్నికలు

మచిలీపట్నం, అక్టోబరు 27

తూర్పు కృష్ణా ఎస్. జి. ఓ. అసోసియేషన్ సాంవత్సరిక సభ ఈ నెల 22 వ తేదీన మచిలీపట్నంలోప్రదేశ్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షతన జరిగింది.

ఈ సభలో శాసనసభ్యులు శ్రీ బాపిలాం గోపాలకృష్ణయ్య ప్రారంభోపన్యాసంచేస్తూ ఉద్యోగుల కనీస కోర్కెల సాధనకు తన తోడ్పాటు ఉంటుందని తెలిపారు.

శ్రీ ఎ. శ్రీరాములు ప్రసంగిస్తూ ఉద్యోగుల కనుపుకత్వం రిమాండ్‌ను గురించి. పేకమిషన్ నివేదికను గురించి వివరించారు.

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. యస్. సోమయాజులు ప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి నివేదికను సభ ఆమోదించింది.

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ జి. యస్. నరసాయేలు. ఉపాధ్యక్షులుగా శ్రీ వి. కృష్ణమూర్తి. ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. వి. యస్. సోమసుందరులు. సహాయ కార్యదర్శులుగా శ్రీ యుతులు యం. రామకృష్ణారావు. కె. వి. ఎస్. ప్రకాశరావు. అప్పల రాజు కోశాధికారిగా శ్రీ టి. పాపారావు ఎన్నికయ్యారు.

మద్రాసులో అమెరికా రాయబారి బౌలు

మద్రాసు, అక్టోబరు 26

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై. అమెరికా రాయబారి చెస్టర్‌బౌల్స్ నేటి సాయంత్రం ఉదకమండలంనుండి ఇక్కడికి వచ్చారు. ఉదకమండలంలో అమెరికా సమాచారశాఖ ఆధ్వర్యాన నడుపబడిన సదస్సులో పాల్గొన్నారు.

జీవనవ్యయంతో కనీసవేతనాల సమన్వయం

పంజాబ్ పాలక పక్షం నిర్ణయం

చండీఘర్, అక్టోబరు 25

పంజాబ్ ఐక్యసంఘటన ప్రభుత్వ విధాన నిర్ణయం సమన్వయసంఘం నేటి సాయంత్రం జరిపిన సమావేశంలో రాష్ట్రంలోని పారిశ్రామిక కార్మికుల కనీస వేతనాలను జీవనవ్యయ ప్రమాణంతో అనుసంధానపరిచే విషయంలో రాష్ట్ర శాసనసభ తదుపరి సమావేశంలో ఒక బిల్లును రూపొందించాల్సిందిగా సిఫార్సు చేసింది.

సమావేశానంతరం ప్రతినిధులతో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్. ఏ పరిశ్రమయైనా కిష్టపరిస్థితి నెదుర్కొంటుందని ప్రభుత్వం అభిప్రాయపడితే అట్టి పరిశ్రమను తన బిల్లునుండి మినహాయించి చెయ్యటానికి ప్రభుత్వం అధికారం గల్గి ఉంటుందని తెలిపాడు.

రాష్ట్ర శాసనసభ వచ్చే సమావేశం నవంబరు 22 న జరగబోతోంది కాబట్టి కనీస వేతనాలను జీవనవ్యయంతో అనుసంధానం జరిపే విషయంలో ఒకఅర్థినెన్సును జారీచేసే ఎత్నేలేదు అయిన చెప్పాడు.

ఈ బిల్లును తయారుచేయాల్సిందిగా న్యాయసలహాదారుకు తాను తెలియ పరుస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు.

సత్యపాల్ డాంగ్ నిర్ణయం: స్వార్థపర వర్గాల జోక్యానికి నిరసన

చండీఘర్, అక్టోబరు 26

జీవన వ్యయసూచీతో వేతనాలను జోడిస్తూ పారిశ్రామిక కార్మికుల వేతనాలు పెంచడానికి శాసనం చేయడానికి పంజాబ్ ఐక్యసంఘటన ప్రభుత్వ సమన్వయ కమిటీ తీసుకున్న నిర్ణయం పూర్తి పెద్దతర్క అని పంజాబ్ ఆహారమంత్రి శ్రీ సత్యపాల్‌డాంగ్ నేడిక్కడ అన్నారు.

ఈ నిర్ణయం నిన్న రాత్రి తీసుకోవడింది.

పెంచిన వేతనాల చెల్లింపునుండియే పర్యవసిస్తుందనే మినహాయింపడానికి ప్రభుత్వానికి అధికారం యిచ్చేందుకు బిల్లు కలిగించే బంధనకు తాను పూర్తిగా వ్యతిరేకనని ప్రతి దశలోనూ దీనిని అడ్డుకొనగలనని ఆయన అన్నాడు.

ఈ నిబంధనను జోడించడానికి స్వార్థపరవర్గాలు కారణమని అన్నాడు.

ధాన్యసేకరణ ఆవశ్యకత

డా. గాడ్గిల్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 25

ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు డా"డి ఆర్. గాడ్గిల్ ఆల్‌ఇండియా రేడియో గోష్ఠిలో మాట్లాడుతూ దేశంలోఆహారమండలాల రద్దు విషయంపై తన అభిప్రాయాన్ని తెలిపాడు.

దేశంమొత్తంలో 92 నుండి 95 మిలియన్ టన్నుల ఆహారం ఉత్పత్తి అవుతోందని అనిఅన్నారు.మూడుమిలియన్‌టన్నులఆహార ధాన్యాలను మాత్రమే దిగుమతి చేయవలసి అవసరాలు దృష్ట్యా దేశంలో 8 మిలియన్ టన్నుల ఆహారం సేకరించవలసి వుంటుందని తెలిపాడు.

దేశంలో ఆహార మండలాలను రద్దుచేయాలన్నదో 7మంది కిమిలియన్‌టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా దిగుమతులు తెలిపాడు.

గుల్బర్గా జిల్లాలో కాంగ్రెస్‌కు 2 వేల మంది రాజీనామా

ఒక శాసనసభ్యునితో సహా

గుల్బర్గా అక్టోబరు 26

గుల్బర్గాజిల్లాలోని అల్లంద్ తాలూకాకు చెందిన రెండు వేలమంది ఉత్సాహవంతులైన కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు నుండి నిన్న రాజీనామాచేసి బయటకు వచ్చేశారు. అలా రాజీనామా చేసిన వారిలో శ్రీ అన్నారామ్ వీరభద్రప్ప (ఎం. ఎల్. సి.) మొహిద్ ఇస్మాయిల్ (అల్లంద్ మునిసిపాలిటీ అధ్యక్షులు). తొమ్మిదుగురు ఇతర మునిసిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు, వివిధ కాంగ్రెస్ మండల సంఘాల అధ్యక్షులు వున్నారు.

ఇక్కడ జరిగిన ఒక సన్నికాశగోష్ఠిలో శ్రీ అన్నారామ్ వీరభద్రప్ప మాట్లాడుతూ కాంగ్రెసునుండి రాజీనామాచేసినతాము కొత్తపక్షాన్ని ప్రారంభించదలచి ఎవి, ఒకప్రతిపక్షంలో చేరుతామని తెలియచ్చారు. ఈ విధంగా కాంగ్రెసునుండి మూకుమ్మడి రాజీనామాలు ప్రక్క తాలూకాలలో కూడా త్వరలో జరుగుతాయని తెలిపారు.

అల్లంద్ మునిసిపల్ కౌన్సిల్‌లో అధ్యక్షుడు, ఇతర 8మంది కౌన్సిలర్లు రాజీనామాల మూలంగా కాంగ్రెస్ తన స్థానాన్ని కోల్పోయింది.

ఇందులో 17 మంది సభ్యులున్నారు. కాంగ్రెస్‌కు 15 మంది సభ్యుల బలం ఉండేది. అయితే రాజీనామాల మూలంగా కాంగ్రెస్ బలం 5 కు తగ్గింది.

ఈ పత్రికా గోష్ఠికి కాంగ్రెస్‌కు రాజీనామాలు ఇచ్చిన వారిలో పందుమంది గూడా హాజరయ్యారు.

నెల్లూరు మున్సిపల్ ఎన్నికలు

నెల్లూరు, అక్టోబరు 26

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా శ్రీ హైదర్ సాహెబ్ ఎన్నికైనారు. ఈ ఎన్నికలు ఈరోజు ఉదయం మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగాయి. పోటీలో శ్రీరాయుడు 11 ఓట్లురాగా శ్రీహైదర్ సాహెబ్‌కు 23 ఓట్లు వచ్చాయి.

మున్సిపల్‌కౌన్సిల్ కార్యవర్గ సభ్యులుగా యుతులు పులా బలరామిరెడ్డి. దొంతంశెట్టి కన్నయ్య. సుంకు చెంగల్‌వరయపెట్టి. బోరిశాబూరావు. జొన్నలగడ్డ ఈశ్వరయ్య. పి. రామకోటయ్య. యస్. వి. కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

భూటాన్, అక్టోబరు 26

పార్లమెంటుసభ్యుల సంఘం. శ్రీశ. హనుమంతయ్య నాయకత్వాన భూటాన్ సందర్శించింది. వారం రోజులు తన పర్యటన తదుపరి కలకత్తా మీదుగా బాగ్‌డోగ్రాకు వారు చేరారు.

పత్రికావిలేకరులతో మాట్లాడుతూ శ్రీ శ. హనుమంతయ్య. భూటాన్ ప్రజలు. రాజు తమపట్ల మిక్కిలి ఆప్యాయత ప్రదర్శించారని తెలిపారు. భూటాన్‌ను సందర్శించిన మొదటి పార్లమెంటు బృందం ఇదే.

ఆంధ్రప్రదేశ్ సచివాలయ పదవుల మార్పులు

హైదరాబాద్, అక్టోబరు 26

రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యులు శ్రీ యం. టి. రాజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమింపబడినారు వీరి స్థానంలో శ్రీ వి. కె. రావును నియమించారు.

ప్రధాన కార్యదర్శి పదవినుండి విరమించుకొన్న శ్రీ ఆనందరావుస్. లిజిలెన్స్ కమిషనర్‌గా నియమితులైనారు.

ఆర్. టి. సి. కి నూతన అధ్యక్షులు

శ్రీ యస్ ఎ. అయ్యంగారు (హోమ్ కార్యదర్శి) ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. అధ్యక్షులుగా నియమింపబడ్డారు.

శ్రీ యస్ ఎ. అప్పారి (ఆర్థికకార్యదర్శి.) పరిశ్రమల శాఖ కార్యదర్శిగా నియమితులైనారు. వీరి స్థానంలో ఆర్థిక కార్యదర్శిగా శ్రీ యస్. రమేష్‌ను నియమించారు.

శ్రీ ఆర్. రామమూర్తి (ఆర్థిక సహాయ కార్యదర్శి.(విద్యాశాఖ కార్యదర్శిగా పని చేస్తారు.

పరిశుభ్రత ఎడిషనల్ కార్యదర్శిగా పని చేయుచున్న శ్రీ బి. ఎల్. ఓట్స్ గనులశాఖ కార్యదర్శిగా పనిచేస్తారు.

EDUCATIONAL

Revenue Test part 1& Criminal Judicial Tests (Andhra pradesh) Questions / Answers - Available.

Apply.
Account Test Institute,
Madras-8.

వైద్యాలయ నిర్మాణానికి స్వెత్లానా విరాళం

న్యూయార్క్, అక్టోబరు 26

ఉత్తర ప్రదేశ్‌లోని కౌలాకంకర్ అనే గ్రామంలో ఒక వైద్యాలయం నిర్మించే నిమిత్తం 'స్వెత్లానా' విరాళం యిస్తున్నారు. ఆమె ఇటీవల ప్రచురించిన ఒక పుస్తకం మూలంగా 3 లక్షల డాలర్లు లభించినవి.

ఆ ధనంతో ఆమె దాతృత్వం ప్రారంభించారు. ఆమె భారతీయ భర్త శ్రీ బ్రిజేష్‌సింగ్ స్మృత వార్షికదినం సందర్భంగా ఆమె ఈ విరాళం ఇస్తున్నారు.

టెండరు ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, ద్వారపూడి గ్రామ పంచాయితీఏరియాలో రు.19 720/- విలువచేయు రోడ్డు పనులు వగైరా చేయుటకు రిజిష్టర్డు కంట్రాక్టర్లు పిల్చు టెండర్లు నూటికి రు. 5/- చొ దరావత్తు యీ ఆఫీసులో చెల్లించిన రసీదులో ది 8.11.1967 బుధవారము మధ్యాహ్నం 3 గంటలలోగా పంచాయితీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగార్కి దాఖలు చేసుకొనవచ్చును. అదేరోజున హాజరైన టెండరుదార్ల ఎదుట గం॥ 3.30 నిలకు టెండర్లు తెరువబడును. పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలిసికోవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గ్రామ పంచాయితీ, ద్వారపూడి
25.10.67

జూలై నుండి జీతాలులేనివైనం

బొబ్బిలి, అక్టోబరు 26

శ్రీకాకుళంజిల్లా బాడంగి సమితిలోని ఉపాధ్యాయులకు జూలై మాసం నుండి వేతనాలు ముట్టలేదు. ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

సమితిలోని ఉపాధ్యాయుల జనరల్ కౌన్సిల్ అక్టోబరు 25 న శ్రీ ఎ. వి గోపాలస్వామి అధ్యక్షతన సమావేశమై పరిస్థితిని సమీక్షించింది. నవంబరు 1 వ తేదీలోపు వేతనాలను మొత్తంగా చెల్లించని పక్షంలో నవంబరు 6 నుండి సమ్మె చేయాలని తీర్మానించాడు. పరిస్థితి యింకా విషమించకుండా తోడ్పడ్డం చేసుకోవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రికి, పంచాయతీరాజ్ మంత్రికి, విద్యామంత్రికి, విద్యాశాఖ డైరెక్టరుకు ఇంకా పలువురకు టెలిగ్రాంలు పంపారు.

గన్నవరంలో 650 ట్యూబెక్టమీ ఆపరేషన్లు

విజయవాడ, అక్టోబరు 26

గన్నవరంలో నెలకొల్పబడిన ట్యూబెక్టమీ కేంద్రంలో యింతవరకు 650 మందికి శస్త్ర చికిత్స చేయబడినట్లు నేటి రాత్రి అధికార యంతంగా ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యసర్వీసులు, కుటుంబ నియంత్రణ డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ డి. రామచంద్రరావు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పై విషయం తెలిపారు.

ఇందిరాగాంధి కటక్ జిల్లా పర్యటన

భువనేశ్వర్, అక్టోబరు 26

శ్రీమతి ఇందిరాగాంధి కటక్ జిల్లాలో నవంబరు నెల 4 వ తేదీన పర్యటిస్తారు మొన్న సంభవించిన తుఫానుకు గురియైన ప్రాంతాలకు సందర్శిస్తారని ప్రభుత్వాధికారులు తెలియజేశారు.

జాతీయకరణకు నేను వ్యతిరేకం

పాటిల్ విస్పష్ట ప్రకటన

ఇచల్‌పూర్ అక్టోబరు 26

బ్యాంకుల జాతీయకరణకు. సాధారణ బీమా జాతీయకరణకు తాను వ్యతిరేకమని మాజీ రైల్వే మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ వి. టి. ఐ. విలేకరికి చెప్పారు

జాతీయం చేసిన అవన్నీ అగౌరవమైన గోతిలో ఎడమేసినట్లేనని ఆయన అన్నారు.

బ్యాంకుల జాతీయకరణను, రాజభరణాల రద్దును వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీ పాటిల్ గట్టిగా వ్యతిరేకించనున్నారు.

ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోను. పార్లమెంటు సభ్యులలోను తీవ్ర తర్జన భర్జనలు జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే.

బ్యాంకులపై సామాజిక అజమాయిషీని. రాజభరణాల రద్దును జోడించరాదని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ విశ్వసిస్తున్నట్లు తెలుస్తున్నది.

బహిరంగంగా విలేకరులను వెల్లడించే దాకన్న పార్టీ నిర్ణయాలను అమలు జరిపేందుకు ప్రధాని. ఉప ప్రధాని. కాంగ్రెస్ అధ్యక్షునితో కూడిన త్రినభ్య కమిటీని నియమించడం మంచిదని ఎ. ఐ. సి. సి. ప్రతినిధులలోని ఒక వర్గం భావిస్తుంది.

ధాన్యసేకరణ

ఆవశ్యకత

డా. గాడ్గిల్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 25

(ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు డా"డి ఆర్. గాడ్గిల్ ఆల్‌ఇండియా రేడియో గోష్ఠిలో మాట్లాడుతూ దేశంలోఆహారమండలాల రద్దు విషయంపై తన అభిప్రాయాన్ని తెలిపాడు.

దేశంమొత్తంలో 92 నుండి 95 మిలియన్ టన్నుల ఆహారం ఉత్పత్తి అవుతోందని అనిఅన్నారు.మూడుమిలియన్‌టన్నులఆహార ధాన్యాలను మాత్రమే దిగుమతి చేయవలసి అవసరాలు దృష్ట్యా దేశంలో 8 మిలియన్ టన్నుల ఆహారం సేకరించవలసి వుంటుందని తెలిపాడు.

దేశంలో ఆహార మండలాలను రద్దుచేయాలన్నదో 7మంది కిమిలియన్‌టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా దిగుమతులు తెలిపాడు.

ఏలూరు బ్యాంక్ ఎంప్లాయీస్ సమన్వయ కమిటీ ఎన్నిక

ఏలూరు, అక్టోబరు 27

పట్టణంలోని వివిధ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగుల సమన్వయకమిటీ సమావేశం కేనరపల్లి ఆంజనేయుడు సత్రంలో ఈనెల 27న జరిగింది.

సమావేశానికి శ్రీ నాగరాజు అధ్యక్షత వహించారు.

సమావేశంలో పట్టణబ్యాంకు ఎంప్లాయీస్ సమన్వయ కమిటీకి ఎన్నికలు జరిగినాయి. అధ్యక్షులు శ్రీ హరిగోపాల్ (పంజాబ్ నేషనల్‌బ్యాంకు) ఉపాధ్యక్షులు. శ్రీ పీపా పాటి చిరంజీవరావు (కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు) ప్రధానకార్యదర్శి శ్రీ వి. నరసింహారావు (ఇండియన్‌బ్యాంకు). సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఇండియన్ బ్యాంకు) కోశాధికారి శ్రీ ఎ. సూర్యారావు (కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు) మరి 5 గురు కార్యవర్గ సభ్యులతో సమన్వయ కమిటీ ఏర్పాటు జరిగింది. (వి. వి)

సవరణ

అక్టోబరు 28 వ తేదీ గురువారం పత్రికలో, గరు యుజమానుల మొండివైఖరి అనే శీర్షిక క్రింద ప్రచురించబడిన సింగరేణి గనుల సమ్మె వార్తలో త్రైపాక్షిక సమావేశం అనంతరం జరిగిన సంయుక్త కార్యాచరణ సమితి సమావేశానికి అధ్యక్షత వహించినది శ్రీ నాగిరెడ్డి అని వుండాలి పొరబాటున పి. పి. డి యు. పి కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి అని పడింది.

(సంపాదకుడు.)

డిజియస్ & డి రేటు కాంట్రాక్టు
ఐయస్ఐ సర్టిఫికేషన్ మార్క్
ఫైర్ సెఫ్టనల్ కమిటీ అప్రూవల్
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు : ఓరియంటల్ ఏజెన్సీస్
153, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఆ

గేదెలు పోయినవి

26—10—67 రాత్రి 2 గేదెలను ఎవరో తోలుకపోయారు. ఒకటి బోడితల. ఎరుపు. రెండవది గిన్నె తల. ఒక నెలరోజులలో తూకకు వచ్చే పద్ద. గోధుమవన్నెగా వున్నది. మాకు అప్పగించినవారికి 100 రూపాయలు బహుమతి ఇవ్వగలము

కన్నెగంటి పెదబసవయ్య.
రేవేంద్రపాడు.
తెనాలి తాలూకా. గుంటూరు జిల్లా.

క్రొత్తది!
టినోపాల్
యొక్క
మితవ్యయ ప్యాక్

"కాస్ట్రికి పరిపోయే పొట్లములో",
"కెనుయల్ ప్యాక్"లో కూడ లభిస్తోంది.
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్
తి సుహ్యాల్ గైగి లిమిటెడ్, బొంబాయి-1.

sgt 31/67 TL

క్రీడారంగం

మిశ్రా ఫైనల్స్‌లో ప్రవేశం

ఆసియా జూనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో

కౌలాలంపూర్, అక్టోబరు 26

ఇక్కడ జరుగుతోన్న ఆసియా జూనియర్ టెన్నిస్ పోటీలో గౌరవ్ మిశ్రా (17 సింగిల్స్-ఫైనల్స్‌కు చేరుకున్నాడు. సోదర భారతీయుడు, విజయ అమృతరాజ్‌ను 4.6.6 3 6.3, తో ఓడించి మిశ్రా గెలుపొందాడు

ఆనంద్ అమృతరాజ్, గౌరవ మిశ్రాలు డబుల్స్‌లో సింగపూర్‌కు చెందిన సమాద్ సకీర్ వావలజైలను 6.0.6-2 లతో ఓడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో జోతీఉల్లూర్ (ఇండోనీషియా) హాంగ్‌కాంగ్‌కు చెందిన త్సాయకామ్‌చుంగ్‌ను 6-1.6.1 తో ఓడించారు. భారత్‌కు చెందిన అమృతరాజ్ ఆనంద్ రేపు ఉల్లూర్‌తో సెమీ ఫైనల్స్ ఆడతారు.

నేడు జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో విజయ అమృతరాజ్ ఫిలిప్పైన్ ఆటగాడు ఆస్టిరోను మిశ్రా ఇండోనీషియాకు చెందిన సోనోను. ఆనంద్ అమృతరాజ్ థాయిలాండ్ క్రీడాకారుడు సవా సిగ్గూరోను ఓడించారు.

విజయవాడ జూనియర్ క్రికెట్ బహుమతి ప్రదానం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 27

విజయవాడ గాంధీనగర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నిన్న సాయంత్రం ఆంధ్ర జింఖానాక్లబ్ ఆవరణలో బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

ఈ పోటీలు ఈనెల 5 నుండి 15 వ తేదీ వరకు రామయ్య స్మారక ట్రోఫీకై జరిగిన విషయం పాఠకులకు విదితమే.

సమావేశానికి ఆంధ్ర క్రికెట్ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఆర్. వంతులు అధ్యక్షత వహించారు.

శ్రీ కె కృష్ణమూర్తి (ఆదాయ పన్ను అసిస్టెంట్ ఇన్‌స్పెక్టింగ్ కమిషనర్) బహుమతి ప్రదానం చేశారు.

గుంటూరుకు చెందిన ఎట్టాబియుం క్రికెట్ క్లబ్ రామయ్య స్మారక ట్రోఫీని పొందింది.

విజయవాడకు చెందిన విజ్జీ క్రికెట్‌క్లబ్ రన్నర్స్ బహుమతి పొందారు.

ఇతర బహుమతులను ఉత్తమ బ్యాట్స్‌మన్ (గమ్మర్‌కవ) కె. విజయకుమార్ (విజ్జీ) ఉత్తమబౌలర్ జి. రవీంద్రకుమార్ (విజ్జీ) ఉత్తమ ఆల్‌రౌండర్ వెంకటేశ్వరరావు (యంగ్‌స్టర్స్) ఉత్తమ ఫీల్డర్ రామప్రసాద్ (లాల్) సెంచరీ కొట్టినందుకు బాటింగ్ నాగేశ్వరరావు (యంగ్‌స్టర్స్) ఒక ఇన్నింగ్స్‌లో అతి ఎక్కువ వికెట్లు (7) తీసుకున్నందుకు ఎల్లారావు (లాల్) తక్కువ బాటింగ్ చేసినందుకు బాలమనోహరం (లాల్) పృథ్వీరాజ్. రవీంద్రనాథ్ (యంగ్‌స్టర్స్) ప్రసాద్ (విజ్జీ)లకు ఆ క్రౌండ్ నిర్వహణకు కాశీవిశ్వనాథచారి (విజ్జీ) తక్కువ బౌలింగ్‌కు కోటేశ్వరరావు (నెహ్రూ స్టార్క) నాగేంద్ర (రైజింగ్ స్టార్) ప్రసాద్ (ఫ్రెండ్స్)లకు బహుమతులు లభించాయి.

గాంధీనగర్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ వై. వి. సుబ్రమణ్యం అతిథులను ఆహ్వానించారు.

ఆంధ్రప్రదేశ్ క్రీడాసమితి బృహత్ప్రణాళిక

క్రీడాభివృద్ధికై లక్షరూపాయలు మంజూరు

హైదరాబాద్, అక్టోబరు 26

రాష్ట్రంలోని పల్లెలలోను, పట్టణాలలోను గ్రామాలకు ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు క్రీడలలో ఆసక్తిని, ప్రావీణ్యతను అభివృద్ధిపరచే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ క్రీడా సమితివారు 1 లక్ష రూపాయలు మంజూరు చేశారు. రాష్ట్రంలోని 20 జిల్లాలలోను ఈ పథకం సమానంగా వర్తింపజేయబడుతుంది. ఈ విషయాన్ని ఇటీవల ఇక్కడ జరిగిన సభలో తెలియపర్చారు.

తాలూకాలు, బ్లాకులు, జిల్లాలవారీగా, క్రీడా పోటీలు నవంబరు 7 నుండి డిసెంబరు 7 వరకు నిర్వహింపబడతాయి. తరువాత మండల పోటీలు ఏలూరు, నెల్లూరు, కడప కరీంనగర్, సంగారెడ్డిలో డిసెంబరు 10 నుండి 20 వరకు జరుగుతాయి. జనవరి 1968 లో హైదరాబాద్‌లో పోటీలు ముగుస్తాయి. ఎథిలెట్స్, మారథాన్, ఫుట్‌బాల్ హాకీ, వాలీబాల్ కబడ్డీ బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, రెస్లింగ్, టెన్నికోయిట్, కోకోలలో కూడా పోటీలు జరుగుతాయి

1968-69 లో విశాఖపట్నం, వరంగల్, అనంతపూర్‌లలోకూడా నూతన శిక్షణా కేంద్రాలను ఏర్పరచాలని క్రీడా సమితి నిశ్చయించుకున్నది.

దులీప్ ట్రోఫీ ఫైనల్స్‌పై రేడియో వ్యాఖ్య

బొంబాయి, అక్టోబరు 26

అక్టోబరు 28, 29, 30, 31 తేదీలలో దక్షిణ, పశ్చిమ మండలాల మధ్య జరిగే దులీప్ ట్రోఫీ ఫైనల్ పోటీ సందర్భంగా బొంబాయి రేడియో వారు కామెంటరీ ప్రసారం చేస్తారు.

విజయ్ మర్చంట్, నెరల్వాడ్, రాజా భరద్వాజ్ మురెష్ సరయ్యా ప్రేమ్‌నారాయణ్‌లు చేసే కామెంటరీలు 24, 29, 30, 31 తేదీలలో 10.25 నుండి 12 వరకు, మరలా 2.30 నుండి 5.05 వరకు, 29 వ తేదీన 2.30 నుండి 5.05 వరకు బొంబాయి 'ఎ' నుండి ప్రసారం చేయబడతాయి.

ఏలూరు క్రీడావేత్త శ్రీ ప్రసాద్ మృతి

ఏలూరు, అక్టోబరు 27

శ్రీరామా క్రికెట్ క్లబ్ అధ్యక్షులు ఆంధ్రా క్రికెట్ సంఘం ఉపాధ్యక్షులు అయిన

వి.ఎస్.వి. ప్రసాద్ అక్టోబరు 24వ తేదీ మంగళవారం నాడు ఏలూరులో మరణించారు. ఆయన ఉత్సాహవంతుడైన క్రీడాభిలాషి

ప్రసాద్ కీ. శే. రాజా రావు వారి ప్రసాదరాయలు జమిందార్ ఎస్. ఇ. వెల్లూరు ఎస్టేట్) కుమారుడు. కీ. శే. ఎమ్ బాలయ్య (మద్రాసు) మనుమడు. శ్రీ ప్రసాద్‌కు తల్లి, భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన వయస్సు 27 సంవత్సరాలు మాత్రమే.

డేవిస్ సెమీ ఫైనల్స్‌కు భారత్ జట్టు పయనం

మద్రాసు, అక్టోబరు 26

అంతర్ మండల డేవిస్ కప్ సెమీ ఫైనల్స్‌లో దక్షిణ ఫ్రికాతో ఆడటానికై భారత జట్టు బార్బెలోనా వెళ్ళనున్నది ఈ పోటీలు నవంబరు 10, 11, 12 తేదీలలో జరుగుతాయి భారత జట్టు కెప్టెన్ రామనాథన్ కృష్ణన్ ఈజట్టు శనివారం నాడు ఢిల్లీనుండి బయల్దేరుతుంది

ప్రధాన మంత్రిపై పెకింగ్ రేడియో అక్కసు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

చైనా పెకింగ్ పర్యటన ఉద్దేశ్యంతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తూర్పు యూరప్ దేశాలు పర్యటించిందని పెకింగ్ రేడియో ఆరోపించింది.

పశ్చిమాసియా సమస్య పరిష్కారం, వియత్నాం యుద్ధం పై శ్రీమతి ఇందిరాగాంధి బ్రూస్లావా అమెరికాతో రిపబ్లిక్ రష్యాతో కుమ్మక్కై ఆరబ్బులకు వియత్నాం ప్రజలకు అన్యాయం చేయుటకు పూనుకుందని పెకింగ్ రేడియో ఆరోపించింది.

శ్రీ అన్నాదురైకు సేఠ్ గోవిందదాస్ లేఖ

హిందీ భాషా సమస్యపై

మద్రాసు, అక్టోబరు 25

సేఠ్ గోవిందదాస్ నుండి ఒక ఉత్తరం తనకు అందిందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఒక పత్రికా గోష్ఠిలో తెలియజేశారు. హిందీ భాషపై తనవిధానాన్ని గోవిందదాసు తీవ్రంగా విమర్శించారని తెలిగాడు. శ్రీ గోవిందదాస్ తాను వ్రాసిన హిందీ లేఖతో ఇంగ్లీషు అనువాదాన్ని జతపరిచారు. లేఖకు జవాబు ఇవ్వదలచుకున్నటుగా ముఖ్యమంత్రి తెలిపారు.

రెడ్‌క్రాస్ సంస్థ ప్రశంస

పంజాబ్ గవర్నర్‌చే

చండీగఢ్, అక్టోబరు 26

నేడు యిక్కడ మూడు రోజులపాటు జరుగబోవు అఖిలభారత రెడ్‌క్రాస్ సంస్థకు పంజాబ్ గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

గవర్నర్ తమ ప్రారంభోత్సవ ఉపన్యాసంలో రెడ్‌క్రాస్ సంస్థ ప్రత్యేకంగా జాతి, రంగు, మతపరిమితులు అతీతంగా వుండి మానవసేవయే తమ ధ్యేయంగా పాటిస్తోందని పొగిడారు.

భూస్వాధీన చట్టం సమీక్షకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

1894 నాటి భూస్వాధీన చట్టం అమలు జరుగుతున్న తీరును సమీక్షించేందుకు, దాని మెరుగుపరచుకు సూచనలు చేసేందుకు ప్రస్తుతం 26 మంది సభ్యులుగల ఉన్నతాధికార సంఘం పనిచేస్తున్నది.

ఈ కమిటీకి అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. యన్. ముల్లా అధ్యక్షులు. ఆధునిక పరిస్థితుల కనుగుణ్యంగా చట్టాన్ని సరియైన మార్గంలోనికి తేవడమనేది ఈ సమీక్ష ప్రయోజనమని శ్రీ ముల్లా నేడిక్కడ చెప్పారు.

ఈ కమిటీలో వివిధ రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యులు, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు వున్నారు.

ఈఉన్నతాధికార కమిటీ రూపొందించిన ప్రశ్నావళి నొకదానిని ఇంతవరకు 4 వేల మందికి పైగా వ్యక్తులకు, అధికార, అనధికార సంస్థలకు పంపబడినదని శ్రీ ముల్లా చెప్పారు. ఈ ప్రశ్నావళిని ఎవరు కోరినా ఉచితంగా పంపబడుతుంది. ప్రశ్నావళి కావలసినవారు "1894 భూస్వాధీన చట్ట సమీక్ష కమిటీ కార్యదర్శి, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కృషిభవన్ - న్యూఢిల్లీకి రాయాలి.

ప్రశ్నావళికి సమాధానాలను నవంబరు 15 లోపు పంపాలి. అయితే ఆలస్యంగా అందేవాటినికూడా పరిశీలిస్తారు. ఈ కమిటీ నివేదికను 1968 మార్చి 31 లోపు సమర్పించాలి.

మద్రాసు రాష్ట్రంలో బెల్లం ఎగుమతిపై నిషేధం

నవంబరు 2 న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, అక్టోబరు 26

రాష్ట్రంనుండి బెల్లం ఎగుమతిని నిషేధించేందుకు అనుమతించవలసిందిగా మద్రాస్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై నవంబరు 25 జరిగే మంత్రి వర్గ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుందని భావించబడుతుంది.

ఈ విషయమై కేంద్రం నుండి తమకు పెరిగాం అందిందని రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ కె. వి. మతెజగన్ నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

ఈలోపు బెల్లం రవాణాను ప్రతిబంధం చేసేందుకు, ధరలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు

టోక్యోకు శ్రీభగత్

న్యూఢిల్లీ, అక్టోబరు 26

జపాన్ మాజీ ప్రధాని యోషిదా కర్మ సందర్భంగా భారత ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు రక్షణశాఖకు చెందిన మంత్రి శ్రీ వి. ఆర్. భగత్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నియమించారు.

శ్రీ భగత్ అక్టోబరు 30 న టోక్యోకు బయలుదేరుతారు. కర్మ 31 న జరుగుంది.

బొంబాయిలో నౌక దగ్ధం

బొంబాయి, అక్టోబరు 26

బొంబాయి రేవులోని జంపీర నౌక స్టోర్ రూమ్‌లో జ్వాలలు చెలరేగినవి. అయితే ఒక అరగంటలో అగ్నిమాపక దళంవారు మంటలను అదుపులోకి తీసుకురాగల్గారు.

ఈలోగానే కొన్ని రంగులు, తాళ్ళు ఇతర వస్తువులు అగ్నికి ఆహుతి అయినవి నష్టం వివరాలు తేలలేదు ప్రమాదకారణం దర్యాప్తులో నున్నదని అగ్నిమాపకవర్గాల ద్వారా తెలుస్తోంది.

వ్యవసాయరంగంలో భారత్ ప్రగతి

ప్రణాళికా సంఘ సభ్యుని ప్రకటన

మాంట్రియల్ (కెనడా), అక్టోబరు 26

భారత ప్రణాళికాసంఘ సభ్యులు శ్రీ ఆర్. వెంకట్రామన్ మొన్న ఇక్కడ భారత పెవిలియన్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత్ వ్యవసాయరంగంలో గొప్ప ప్రగతి సాధించిందన్నారు. మంచి జలాధారాలు, పంపుసెట్లు ఉపయోగించడం వల్ల ఋతుపవనాలపై ఆధారపడవలసిన అవసరం భారత్‌కు ఇప్పుడు లేదన్నారు.

భారత్‌తో చైనా, పాకిస్తాన్ యుద్ధాలు వెనువెంటనే సంభవించినందుకు తీవ్రమైన కరువువల్ల దేశం విపరీత వ్యయం చేయవలసి వచ్చిందని తెలిపారు.

ఇరాన్ రాజు పట్టాభిషేకం

తెహరాన్, అక్టోబరు 26

మహమ్మద్ రెజా పహల్వీ నేడు ఇరాన్ చక్రవర్తిగా పట్టాభిషేకోత్సవం జరుపుకొన్నారు.

పాత నాయకుల పదవీ విరమణ

ఏ. ఐ. సి. సి. కి ప్రతిపాదన

బెంగుళూరు, అక్టోబరు 25

వచ్చే సంవత్సరాలు అధికారంలో వున్న కాంగ్రెసు సభ్యులు అధికారం నుండి తొలగిపోవాలని శ్రీ సి. ఎన్ రాజ్‌భోజ్ ప్రవేశపెట్టిన తీర్మానంలోనున్న ఎ.ఐ.సి.సి. సమావేశంలో దర్శకు వస్తుంది.

అధిష్ఠానవర్గంనుండి జిల్లావరకు పాత నాయకత్వాన్ని తొలగించడం ఎంతైనా అవసరముందని శ్రీ రాజ్ భోజ్ ఒకపత్రికా ప్రకటన చేశారు. ప్రస్తుత సంక్షోభానికి పాత నాయకత్వమే కారణమన్నారు

శాంతి సంఘానికి నాగాలాండ్ ప్రభుత్వం ఫిర్యాదు

ఇంఫాల్, అక్టోబరు 25

అజ్ఞాత నాగాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని నాగాలాండ్ ప్రభుత్వం శాంతి పర్యవేక్షణ సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది.

కిడియాలో నిర్మిస్తున్న సైనిక కేంద్ర నిర్మాణాన్ని విరమించుకోవలసిందిగా అజ్ఞాత నాగులకు శాంతి సంఘం తెల్పుతోంది.

బెంగుళూరులో జాతీయ కార్మిక కమిషన్ విచారణ సమాప్తి

బెంగుళూరు, అక్టోబరు 25

గజేంద్రగడ్కర్ అధ్యక్షతన జాతీయ కార్మిక కమిషన్ తన విచారణను పూర్తి చేసినది. ఈ కమిషన్ నేటి ఉదయం, ప్రభుత్వం యాజమాన్యంలో ఉన్న వివిధ కర్మాగారాలను సందర్శించింది. వీరిరాష్ట్ర కార్మిక మంత్రితో చర్చలు జరిపారు.

విమానంలో నాగపూర్‌కు శ్రీ చవాన్ పయనం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

నాగపూర్ ఐ. ఎ. సి. విమానం ఇంజను పక్షంగా పనిచేయనందువల్ల నేడు తిరిగి పాలం విమానాశ్రయంలో దిగింది. ఇందులో కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చవాన్ వున్నారు. ప్రత్యేకవిమానంలో శ్రీ చవాన్ నాగపూర్‌కు వెళ్ళారు.

సాహిత్యగోష్ఠి

అక్టోబరు 28 వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు విజయవాడ విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగే సాహిత్యగోష్ఠి కార్యక్రమంలో శ్రీ వీరెల్లి లక్ష్మణరావుగారు "సాధన" అనే కొత్త నాటకాన్ని తమవి వినిపిస్తారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం?

భుట్టో ఆకాంక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 26

పాకిస్తాన్ రాజ్యాంగాన్ని పరోక్షతత్వంగా మార్చాలని పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి భుట్టో తన అభిలాషను వ్యక్తపరిచారు.

కరాచీలో జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో భుట్టో ప్రారంభించే ప్రతిపక్షం అన్ని ఇతర ప్రతిపక్షాలలాగే ప్రస్తుత పాకిస్తాన్ రాజ్యాంగాన్ని రద్దు చ్యాలని కోరుతుందా అన్న ప్రశ్నకు సమాధానంగా ప్రస్తుత పార్లమెంటరీ విధానానికి అనుగుణ్యంగా మార్చాలని తమ పక్షం అభిలషిస్తుందని భుట్టో అన్నారు.

ప్రస్తుత రాజ్యాంగాన్ని ఏర్పరచిన తరుణంలో భుట్టో అయూబ్‌ఖాన్ మంత్రివర్గంలోనే ఉన్నారు అయితే ఆ మంత్రివర్గం నుండి రాజీనామా చేసి బయటకువచ్చిన అనంతరం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని కంకణం కట్టుకొని ప్రతిపక్షం ఏర్పాటు చేస్తున్నాడు.

ధాన్య సేకరణకు అదనపు పోలీసు

జోతేదార్ల, కర్షకుల ఘర్షణ తగ్గింపుకు చర్య

కలకత్తా, అక్టోబరు 26

రాబోయే పంటకాలంలో బెంగాల్ ప్రభుత్వం కేంద్రంనుండి అదనపు పోలీసు సహాయాన్ని కోరుకుందని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ మంత్రి మండలి తదితర పోలీసు అధికారులు జరిపిన చర్చలలో ప్రస్తావించారు.

ప్రభుత్వం అమలులో పెట్టదలచుకున్న ధాన్యసేకరణ విధానాన్ని విజయవంతం చేయుటకు అదనపు పోలీసు బలం అవసరముంటుందని సమావేశం అభిప్రాయపడింది. రాజకీయ పార్టీల సహకారం కూడా మిక్కిలి అవసరమని తెలియజేశారు.

జోతేదార్ల వ్యవసాయదార్ల మధ్య తగవులను తగ్గించుటకు తగిన ఏర్పాట్లు జరిగినవని శ్రీ ముఖర్జీ తెలియజేశారు. తమ రాష్ట్ర పోలీసు పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం జరిపారు.

నేడే మ్యాట్నీతో ప్రారంభం
నవరంగ్ - విజయవాడ
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉ॥ ఆటకూడా కలదు
ఏజంట్ ఎఫ్. ఎక్స్ 18 అణ్వస్త్ర స్థావరాన్ని ధ్వంసంచేసే సన్నివేశాలను చూసినపుడు మీకు కలిగే భయ విస్మయ విభ్రాంతులను అదుపులో పెట్టుకోవాలంటే మీ సీట్లకు పటకాలు బిగించుకుని మరీ చూడండి.

గూఢచారిని మించిన గూఢచారి
(ఈస్ట్‌మన్ కలర్)
— పూర్ణాప్రొడక్షన్స్ రిలీజ్

మీరు విశాఖపట్టణమునకు విచ్చేసి నపుడు ఆధునిక వసతులు కలిగిన "హోటల్ పూర్ణా"కు దయచేయండి.

రైతుని ప్రేమించిన లోడేశ్వర్!
నన్ను కవిత అంటారు! డార్వర్ డిగ్రీ సంపాదించాను! డార్వర్లంతా బస్తీల్లో వుంటే పల్లెప్రజలు ఏం కావాలి? అందుకని పల్లెలకు వెళ్లేను! ఆ అందమయిన పల్లెల్లో మంచిమనసుగల భారత్ అనేరైతుని ప్రేమించేను! కాని భారత్ అనుకోకుండా పైన్నాంలో చేరిపోయాడు! ఇప్పుడు నేనేం చెయ్యాలి?

ఉపకార
తారాప్రొడక్షన్స్
చిత్రం చూసి మీరే చెప్పండి!
ఈ శ్రీవెంకటరమణాంజనేయులు

R. O. C. No. Adv. 49/EE/67 Dt. 23—10—67

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులకు రిజిష్టరు కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతివారిచే కోరబడుచున్నవి. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతివారికి 15.11.67 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు లేదా ఆలోపుగా చేరునట్లు పంపవలయును. టెండరు డాక్యుమెంట్లు, వాటి ఖరీదు షెడ్యూల్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రబ్యాంకు లిమిటెడ్‌లో చెల్లించి దలాను పంపి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి వారినుండి టెండర్లు తీసుకొనుటకు అతను లేకపోవు అధికారి పనిచేయు ఏలోజనైనా పొందవచ్చును. ఏ కారణము చూపకయే ఏ టెండరునైనా ఆమోదించుట లేదా నిరాకరించు అధికారము టెండర్లను ఆమోదించు అధికార్లకు కలదు.

వరుస నెంబరు	పని పేరు	పని విలువ రూ.	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రూ.	పని పూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ ఖరీదు
					రూ
1.	టి. ఆర్. నెం. 118 తిరుమల, అంజిత్రాది నగర్‌లో కాటేజీ నెం. 165 నిర్మాణం చేయుట	19,000.00	475.00	6 నెలలు	5.00
2.	టి. ఆర్. నెం. 119 శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లి వద్ద టి. టి. డి. సత్రము నిర్మాణము చేయుట	81,300.00	2 050.00	1 సంవత్సరం	10.00
3.	టి ఆర్. నెం. 120 తిరుపతి నూనె వద్ద (మిగిలిన పని) రోడ్డు మెటలింగ్, అస్ఫాల్టింగ్, మరియు కాంక్రీటింగ్ చేయుట	38,000 00	950.00	3 మాసాలు	5.00
4.	టి. ఆర్. నెం. 121 శ్రీవారి మెట్టురోడ్ వద్ద సర్కులవంక దగ్గిర బ్రిడ్జి నిర్మాణము చేయుట	30 000.00	750.00	4 మాసాలు	5.00
5	టి. ఆర్. నెం. 122 బెంగుళూరులోని గాయత్రీదేవిపార్కు ఎక్స్‌టెన్షన్‌వద్ద టి. టి. డి. స్థలములకు ఆర్నమెంటల్ కాంపౌండ్‌గోడ నిర్మాణము చేయుట.	22 500.00	560.00	3 మాసాలు	5.00

[సం.] యస్. చంద్రరాజు
పర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

మండపేట మునిసిపాలిటీ

1967-68 సంవత్సరమునకు యీ దిగువ ఉదహరించిన వస్తువులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు మునిసిపల్ ఆఫీసులో శ్రీ వి. బి. రావు గారి వద్ద అందుకొని పొందిన మరియొక ఉద్యోగిచేగాని, వారి అనుమతి తోడనైన పెండరుదారుల సమక్షమున తెరువబడును. నడచు పెండర్లు ఆ రోజుకే సాయంత్రము గం॥ 4.30 లకు హాజరైన పెండరుదారుల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయుకాలమందు ఆఫీసు నుండి పొందవచ్చును.

షెడ్యూలు

వరుస నెంబరు	పని పేరు	పెండరు డిపాజిట్టు
1.	1967 68 సంవత్సరం మునిసిపల్ ట్రాక్టరుకు ఆయిల్ వగైరా సప్లయి చేయుట	రూ. 100.00
2.	1967-68 సంవత్సరం ఎ. డి. వి. బండ్లకు బాల్‌బేరింగులు సప్లయి చేయుట	రూ. 40.00

[సం] యల్. వెంకటేశ్వరరావు,
సెక్రటరీ.
మండపేట మునిసిపాలిటీ,
26—11—1967

టెండరు నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

దిగువ తెలియపర్చబడిన పనులకు రిజిష్టరు కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతివారిచే కోరబడుచున్నవి. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతివారికి 15.11.67 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు లేదా ఆలోపుగా చేరునట్లు పంపవలయును. టెండరు డాక్యుమెంట్లు, వాటి ఖరీదు షెడ్యూల్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రబ్యాంకు లిమిటెడ్‌లో చెల్లించి దలాను పంపి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి వారినుండి టెండర్లు తీసుకొనుటకు అతను లేకపోవు అధికారి పనిచేయు ఏలోజనైనా పొందవచ్చును. ఏ కారణము చూపకయే ఏ టెండరునైనా ఆమోదించుట లేదా నిరాకరించు అధికారము టెండర్లను ఆమోదించు అధికార్లకు కలదు.

వరుస నెంబరు	పని పేరు	పని విలువ రూ.	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రూ.	పని పూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ ఖరీదు
					రూ
1.	టి. ఆర్. నెం. 118 తిరుమల, అంజిత్రాది నగర్‌లో కాటేజీ నెం. 165 నిర్మాణం చేయుట	19,000.00	475.00	6 నెలలు	5.00
2.	టి. ఆర్. నెం. 119 శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లి వద్ద టి. టి. డి. సత్రము నిర్మాణము చేయుట	81,300.00	2 050.00	1 సంవత్సరం	10.00
3.	టి ఆర్. నెం. 120 తిరుపతి నూనె వద్ద (మిగిలిన పని) రోడ్డు మెటలింగ్, అస్ఫాల్టింగ్, మరియు కాంక్రీటింగ్ చేయుట	38,000 00	950.00	3 మాసాలు	5.00
4.	టి. ఆర్. నెం. 121 శ్రీవారి మెట్టురోడ్ వద్ద సర్కులవంక దగ్గిర బ్రిడ్జి నిర్మాణము చేయుట	30 000.00	750.00	4 మాసాలు	5.00
5	టి. ఆర్. నెం. 122 బెంగుళూరులోని గాయత్రీదేవిపార్కు ఎక్స్‌టెన్షన్‌వద్ద టి. టి. డి. స్థలములకు ఆర్నమెంటల్ కాంపౌండ్‌గోడ నిర్మాణము చేయుట.	22 500.00	560.00	3 మాసాలు	5.00

[సం.] యస్. చంద్రరాజు
పర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: పేటకూడు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.